

RNI NO. TELTEL/2014/61071

జన తెలంగాణ

తెలుగు దిన పత్రిక

PUBLISHED PROM:HYDARABAD,KARIMNAGAR,KAMMAM,V IZAYAWADA,KADAPA,THIRUPATHI

సంపుటి : 14 సంచిక :199 | ఆదివారం నవంబర్ 15, 2026 | ఎడిటర్ - ఆర్. చైతన్య | పేజీలు 8 | వెల-5



తలుపులు మూసేస్తే.. ఆరోగ్యానికి పాగే!

- మూసిన గదిలో కాయిల్ వెలిగించడం ప్రమాదకరం.
- ఒక కాయిల్ పొగ 75--100 సిగరెట్ల పొగతో సమానం.
- పొగలో క్యాన్సర్ కారక రసాయనాలు.
- ఊపిరితిత్తులు, శ్వాసకోశంపై తీవ్ర ప్రభావం.
- తరచూ వాడితే దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు.
- గాలి ప్రసరణ లేని గదుల్లో కాయిల్స్ వాడొద్దు.

ఇంట్లో దోమలను తరిమికొట్టేందుకు మస్కిటో కాయిల్స్(దోమల నివారణ చుట్టలు) వినియోగిస్తుంటాం. ఇదే అత్యంత సాధారణ, చవకైన పద్ధతి. అయితే.. తలుపులు, కిటికీలు మూసేసి గదిలో వీటిని వెలిగిస్తే మాత్రం ప్రాణాల మీదకు తెచ్చుకున్నట్లే. వీటిని కాల్చడం ద్వారా వచ్చే పొగ అత్యంత ప్రమాదకరమని.. దీర్ఘకాలం వీటిని వినియోగిస్తే ప్రాణాలకే ముప్పని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. గాలి ప్రసరణ సరిగా లేకుంటే.. ఊపిరితిత్తులపై ప్రభావం చూపడమే కాకుండా తీవ్ర అనారోగ్య సమస్యలకు దారితీస్తుందని సూచిస్తున్నారు.

2లో



గిగ్ వర్కర్లకు భరోసా..

- రూ.5 లక్షల జీవిత బీమా.
- ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల ఆరోగ్య భద్రత.
- గిగ్ వర్కర్ల సంక్షేమానికి ప్రత్యేక బోర్డు.
- ప్రతి ఒక్కరికీ గుర్తింపు కార్డులు.
- చట్టబద్ధమైన రక్షణ, సంక్షేమం కల్పిస్తాం: రేవంత్‌రెడ్డి

"చట్టబద్ధమైన రక్షణ, సంక్షేమం కల్పిస్తాం" : రేవంత్‌రెడ్డి

2లో

ఏఐ స్టార్టప్ సంస్థ 'మెర్కర్' సహా వ్యవస్థాపకులు బ్రెండన్ ఫూడీ, ఆదర్శ్ హిరేమత్ , సూర్య మిధా బొరా అనిపించారు. స్వయం కృషితో అత్యంత పిన్న వయస్సులోనే బిలియనీర్ల జాబితాలో చేరిన వీరంతా.. తాజాగా తమ సంపదను రెట్టింపు చేసుకున్నారు. నిధుల సమీకరణలో భాగంగా మెర్కర్ సంస్థ తాజాగా 750 మిలియన్ డాలర్లు (సుమారు రూ.7,064 కోట్లకు పైగా) సమీకరించింది. దీంతో ఆ సంస్థ విలువ 20 బిలియన్ డాలర్లకు (దాదాపు రూ.18.85 లక్షల కోట్లకు పైగా) చేరింది. సంస్థలో ఒక్కొక్కరికి 21 శాతం వాటా ఉండటంతో.. ఒక్కొక్కరు 4.2 బిలియన్ డాలర్లకుపైగా (దాదాపు రూ.3.95 లక్షల కోట్లకుపైగా) సంపాదించారు. మెర్కర్ సంస్థకు బ్రెండన్ ఫూడీ సీఈవోగా వ్యవహరిస్తుండగా.. ఆదర్శ్ హిరేమత్ సీటీవోగానూ, బోర్డు ఛైర్మన్‌గా సూర్య మిధా వ్యవహరిస్తున్నారు.

గిగ్ వర్కర్లకు కాంగ్రెస్ పార్టీ పూర్తి అండగా ఉంటుంది



- గిగ్ వర్కర్ల హామీని నెరవేర్చాం.
- డెలివరీ, ఆదాయ వివరాలు ఫోన్‌లోనే.
- అన్ని పట్టణాల్లో వైఫైతో విశ్రాంతి భవనాలు.
- రూ.5 లక్షల ప్రమాద బీమా, రూ.10 లక్షల ఆరోగ్య బీమా.
- పింఛన్, పాదుపు, సామాజిక భద్రతకు చర్యలు.
- ప్రతి డెలివరీపై 1% నగదు బ్యాంకు ఖాతాలో జమ.
- గిగ్ వర్కర్ల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు.

హైదరాబాద్: గిగ్ వర్కర్ల సామాజిక భద్రత, సంక్షేమ పథకాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. జయభేరి గ్రౌండ్స్‌లో నిర్వహించిన గిగ్ వర్కర్ల సభకు వీరు హాజరయ్యారు. గిగ్ వర్కర్స్ విధివిధానాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ ప్రసంగించారు.

2లో

బాలల అభ్యున్నతితోనే రాష్ట్ర ప్రగతి.. దేశ ప్రగతి:

జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా బాలలందరికీ ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు.

2లో



మృతుల కుటుంబాలకు హోంమంత్రి అనిత పరామర్శ



- ప్రమాదంలో ముగ్గురు యువకులు మృతి.
- గాయపడిన మరో ముగ్గురికి పరామర్శ.
- ప్రమాద స్థలాన్ని పరిశీలించిన హోంమంత్రి అనిత.
- మృతుల కుటుంబాలకు ఓదార్పు.

2లో



విశాఖపట్నం: ఆగ్నేయ బంగాళాఖాతంలో కొనసాగుతున్న సుస్పష్టమైన అల్పపీడనం వాయువ్యదిశగా కదులుతూ మరి కొన్ని గంటల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని విశాఖలోని తుపాను హెచ్చరికల కేంద్రం అధికారి వెంకన్నదొర తెలిపారు. ఈనెల 16న తుపానుగా, 18న ఉదయానికి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందన్నారు. దీని ప్రభావంతో ఈనెల 18, 19 తేదీల్లో ఉత్తరాంధ్ర జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. 18న శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. 19న శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, అనకాపల్లి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్, పార్వతీపురం మన్యం, అల్లూరి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసినట్టు చెప్పారు. ఈనెల 16 నుంచి తీరం వెంట గంటకు 40 నుంచి 50 కిలోమీటర్లు.. గరిష్ఠంగా 60 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని పేర్కొన్నారు. చేపల వేటకు వెళ్లిన మత్స్యకారులు ఆదివారం సాయంత్రానికి తీరాలకు చేరుకోవాలని సూచించారు. ఈనెల 16 నుంచి మత్స్యకారులు చేపల వేటకు వెళ్లరాదని హెచ్చరికలు జారీ చేశారు.

ప్రధాని మోదీని నిలదీస్తారా? తలవంచి తిరిగొస్తారా?



2లో

మధుమేహంపై అవగాహనకు మెగా వాకథాన్



2లో

ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు రూ.10 కోట్లు విరాళం



2లో

తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్టుకు రూ.10 కోట్లు విరాళం అందింది.

ప్రజాస్వామ్యాన్ని రాహుల్ గాంధీ కించపరుస్తున్నారు: ఈటల రాజేందర్



2లో

జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
ఆదివారం నవంబర్ 15, 2026

సంపాదకీయం

నెహ్రూ--రాజాజీ కలిస్తే భారత్ గతి మారేది!

ఒకేఒక్కసారి చదివే పుస్తకాలు ఉంటాయి. ఒకసారి కాదు, రెండుసార్లు కాదు, రోజులు, నెలలు, సంవత్సరాల తరువాత కూడా మళ్లీ మళ్లీ చదివే పుస్తకాలూ ఉంటాయి. నా దృష్టిలో ఈ రెండో కోవకు చెందిన పుస్తకాలు: రవీంద్రుని 'నేషనలిజం', అంబేద్కర్ రాసిన 'అనైలేషన్ ఆఫ్ క్యాస్ట్', సీఎల్ఆర్ జేమ్స్ గ్రంథం 'బియాండ్ ఎ బౌండరీ', వాల్టర్ క్రాకర్ పుస్తకం 'నెహ్రూ: ఎ కాంటెంపరరీస్ ఎస్టిమేట్'. వీటిలో అందరికీ పెద్దగా తెలియనిది వాల్టర్ క్రాకర్ రచనే. ఇదే నన్ను ఈ వ్యాసం రాయడానికి పురిగొల్పింది. మరో కారణం: ఈ వ్యాసం జవహర్‌లాల్ 137వ జయంతి రోజున ప్రచురితం కావడం.

వాల్టర్ క్రాకర్ 1945లో భారత్ వచ్చారు. నెహ్రూ జన్మభూమితో అది ఆయన మొదటి పరిచయం. ఆ తరువాత 1952--55, తిరిగి 1958--62 సంవత్సరాల మధ్య ఆయన భారత్‌లో ఆస్ట్రేలియా హై కమిషనర్‌గా ఉన్నారు. క్రాకర్ భారత్‌లో ఉన్నకాలంలో జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానమంత్రిత్వం అనుపమానంగా వెలుగొందుతోంది. హైకమిషనర్‌గా ఉన్న ఆరు సంవత్సరాలలోను నెహ్రూను వ్యక్తిగా, పరిపాలకుడిగా, రాజనీతిజ్ఞుడిగా క్రాకర్ సన్నిహితంగా పరిశీలించారు. నెహ్రూ కుటుంబ నేపథ్యం, విద్యాభ్యాసం, మేధో ప్రభావాల గురించిన విపుల వివరణతో క్రాకర్ పుస్తకం మొదలవుతుంది. ఒక రచయితగా నెహ్రూ విశిష్ట లక్షణాలు క్రాకర్‌ను ప్రభావితం చేశాయి. నెహ్రూ రాసిన మూడు ప్రధాన పుస్తకాల గురించి సంగ్రహంగా వివరించారు. నెహ్రూ 'ఆటోబయోగ్రఫీ' గురించి క్రాకర్ ఇలా వ్యాఖ్యానించారు: ఒక అసాధారణ వ్యక్తిని, ఒక అసామాన్య, ఆకర్షణీయ మనిషిని వ్యక్తిగత లోపాలతో సహా చిత్రించింది నెహ్రూ ఆత్మకథ.

క్రాకర్ పుస్తకంలోని ప్రధాన అధ్యాయాలు సహజంగానే నెహ్రూ అధికారంలో ఉన్న సంవత్సరాల గురించి ప్రముఖంగా ప్రస్తావించాయి. ప్రధానమంత్రిగా నెహ్రూ సాధించిన విజయాలలో మొట్టమొదట పేర్కొనవలసింది దేశాన్ని సమైక్యంగా ఉంచడమని క్రాకర్ పేర్కొన్నారు. మత ఘర్షణలు, పేదరికం, నిరక్షరాస్యత, సామాజిక అసమానతలు, కయ్యానికి కాలుదువ్వే కొన్ని ఇరుగుపొరుగు దేశాలు మొదలైన ప్రతికూలతలను సమర్థంగా ఎదుర్కొని సువిశాల, వైవిధ్యపూరిత భారతదేశాన్ని సమైక్యంగా ఉంచడం నెహ్రూ నాయకత్వ ఘనవిజయమని క్రాకర్ ప్రస్తుతించారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్య పురోగతిని సంపూర్ణంగా ప్రోత్సహించడం నెహ్రూ స్వతంత్ర భారతదేశానికి చేసిన ఘనమైన సేవలలో ప్రముఖమైనదని క్రాకర్ అన్నారు. భారతదేశ రాజ్యాంగ సంస్థలు స్వతంత్ర ప్రతిపత్తితో వర్ధిల్లడానికి నెహ్రూనే ప్రధాన కారకుడని క్రాకర్ అభిప్రాయపడ్డారు. అన్ని మతాల వారిని సమానులుగా గౌరవించే లౌకిక రాజ్య వ్యవస్థను నెలకొల్పడం నెహ్రూ సాధించిన మూడో విజయమని ఆయన అన్నారు. అందులో భాగంగా వివిధ సాంఘిక సంస్కరణలను అమలుపరిచారని, ముఖ్యంగా మహిళా హక్కులకు సంబంధించిన ప్రగతిశీల చట్టాలను తీసుకువచ్చారని క్రాకర్ వివరించారు.

నెహ్రూ ఆర్థిక విధానంపై క్రాకర్ అభిప్రాయం పూర్తిగా అనుకూలంగానూ లేదు, ప్రతికూలంగానూ లేదు. నెహ్రూ అనుసరించిన ప్రణాళికాబద్ధ అభివృద్ధి నమూనా ఆధునిక ఆర్థిక వ్యవస్థకు అవసరమైన పారిశ్రామిక సదుపాయాలను సమకూర్చిందని ప్రశంసించిన క్రాకర్ ఆ విధానమే లైసెన్స్ కోటా రాజ్‌ను నెలకొల్పిందని విమర్శించారు. వ్యవసాయరంగంపై నెహ్రూ దృష్టి పెట్టలేదని ఆక్షేపించారు. 'ప్రధాని నెహ్రూ మనసులో మార్క్సిస్టు, ఉదారవాద భావజాలాలు గందరగోళంగా మిగిలిపోయాయి. అవి సమర్థ, ప్రభావశీల సమ్మేళనంగా రూపొందలేదని' క్రాకర్ పేర్కొన్నారు. నెహ్రూ ఆర్థిక చింతన విషయంలో బహుశా ఇది మరింత సత్యమని అంగీకరించక తప్పదు.

నెహ్రూ సుదీర్ఘకాలం అధికారంలో కొనసాగడాన్ని కూడా క్రాకర్ ఆక్షేపించారు. రెండు పర్యాయాలు ప్రధానిగా ఉన్న అనంతరం రాజకీయాల నుంచి వైదొలిగి ఉన్నట్టయితే భారత్‌లో పార్లమెంటరీ ప్రజాస్వామ్య పురోగతికి విశేష దోహదం జరిగి ఉండేదని అభిప్రాయపడ్డారు. రాజాజీగా ప్రసిద్ధుడైన రాజగోపాలాచారి మేధో నైశిత్యం క్రాకర్‌ను విశేషంగా ఆకట్టుకున్నది. 1950ల్లో రాజాజీని నెహ్రూ తన క్యాబినెట్‌లో చేర్చుకుని ఉండాల్సిందని, నెహ్రూ అలా చేసి ఉంటే ఉత్తర, దక్షిణ భారతదేశాల మధ్య రాజాజీ ఒక వారధి అయ్యేవారని క్రాకర్ భావించారు. మిగతా క్యాబినెట్ మంత్రుల వలే నెహ్రూను రాజాజీ గుడ్డిగా గౌరవించేవారు కాదని, ఆచరణయోగ్యంగా లేని నెహ్రూ ఆర్థిక విధానాలను ఆయన తప్పక ప్రతిఘటించేవారని క్రాకర్ అన్నారు. 1950ల్లో నెహ్రూ, రాజాజీల సమష్టి నాయకత్వం అందివుంటే స్వతంత్ర భారతదేశం ఇతోధికంగా లబ్ధిపొంది ఉండేదని క్రాకర్ అభిప్రాయపడ్డారు.

ఒక వ్యక్తిగా నెహ్రూపై ఆ ఆస్ట్రేలియన్ దౌత్యవేత్త అభిప్రాయంలో నిశితదృష్టి ఉన్నది. నదులు, అడవులు, కొండలు, కోనలు, వన్య ప్రాణులు, విహంగాలు.. ఒకటేమిటి, సమస్త ప్రకృతి పట్ల నెహ్రూ అసాధారణ ఆసక్తి చూపేవారని క్రాకర్ మన దృష్టికి తీసుకువచ్చారు. నిజమే, నెహ్రూ వంటి అసాధారణ ప్రకృతి ప్రేమికుడు అప్పుడూ ఇప్పుడూ మనలో తక్కువే. తోటి మనుషుల పట్ల సానుభూతి, సహానుభూతి నెహ్రూలో నిండుగా ఉండేవి. సామాన్య పౌరులతో కలివిడిగా ఉండేందుకు ఆయన ఇష్టపడేవారు. సమస్యలు లేదా సూచనలతో తన వద్దకు వచ్చిన వారితో సంబంధిత విషయాలపై చర్చించేవారు. అన్నట్టు నెహ్రూ మంచి ఆతిథేయి కూడా. అతిథి మర్యాదలను మరింత సమున్నతం చేసిన ఉదాత్తుడు ఆయన. జవహర్‌లాల్ నెహ్రూ అందమైనవారని, ఎంత మనోహరంగా కనిపిస్తారో అంత నిరాడంబరంగా ఉంటారని క్రాకర్ వ్యాఖ్యానించారు. సభ్యతా సంస్కారాలు ఉట్టిపడే మనిషి నెహ్రూ అని, చిన్న విషయాలకు సైతం పెద్ద ప్రాధాన్యమివ్వడం ఆయన నుంచే నేర్చుకోవల్సి ఉందని క్రాకర్ అన్నారు.

నెహ్రూలో ఒక సమ్మోహన శక్తి ఉంది. బహుమతుల ప్రదానం, శంకుస్థాపనలు మొదలైన సాదాసీదా కార్యక్రమాలు సైతం నెహ్రూ ఉనికితో ప్రాధాన్యాన్ని సంతరించుకుంటాయని క్రాకర్ పేర్కొన్నారు. భారతదేశ ప్రజానీకంలో నెహ్రూ పేరు ప్రఖ్యాతులు అద్భుతమైనవని క్రాకర్ రాశారు. అవి జన మాధ్యమాల ద్వారా వచ్చినవి కావు. ప్రజలు ఆయనపై వర్షించిన ప్రేమాభిమానాల మూలంగానే నెహ్రూకు ఆ అసాధారణ పేరు ప్రతిష్ఠలు సమకూరాయి. నెహ్రూ నిరుపమాన పేరు ప్రతిష్ఠలకు కొన్ని ఇతర సహేతుక కారణాలు ఉన్నాయి. వాటిలో ప్రధానమైనవి: మహాత్మాగాంధీ తన రాజకీయ వారసుడిగా నెహ్రూను ఎంపిక చేయడం; జాతీయ ప్రయోజనాల పరిరక్షణకు అగ్ర ప్రాధాన్యమివ్వడం (ఇది నెహ్రూను మిగతా భారతీయ రాజకీయవేత్తల నుంచి వేరుచేసి విలక్షణంగా నిలబెట్టింది), శ్రీమంతుడు అయినప్పటికీ దేశ స్వాతంత్ర్య సాధనకు అనుపమాన త్యాగాలు చేయడం.

వాల్టర్ క్రాకర్ ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో శిక్షణ పొందిన విద్యాధికుడు. ఆయన విస్తృతంగా చదివాడు, విశాల ప్రపంచమంతటా పర్యటించాడు. దౌత్యవేత్తగా అమెరికన్, యూరోపియన్ రాజకీయవేత్తలను సన్నిహితంగా పరిశీలించాడు. ప్రపంచ చరిత్ర, వర్తమాన రాజకీయ వ్యవహారాలపై సంపూర్ణ అవగాహన ఉన్న దౌత్య ధురంధరుడు. 'నెహ్రూ వలే సొంత ప్రజల నుంచి గౌరవాదరాలు, పేరు ప్రతిష్ఠలు పొందిన నాయకులు సమకాలీన ప్రపంచంలో చాలా తక్కువ' అని క్రాకర్ అన్నారు. 'నెహ్రూ తనకు, తన కుటుంబానికి ఏమీ ఆశించలేదని, దయాగుణం ఉన్న పరిపాలకుడు అని భారతీయులలో అత్యధికులు భావించారు. ఆ భావనను వారు ఎన్నడూ కోల్పోలేదని' క్రాకర్ వ్యాఖ్యానించారు. 'ఆయన ఉపన్యాసాలు ప్రతిభావంతమైనవి. రాజకీయ వ్యవహారాలతో పాటు సైన్స్, టెక్నాలజీ, లలిత కళలు, నైతిక విలువలు, చరిత్ర, సంక్షేమ కార్యక్రమాలు మొదలైన ఎన్నో అంశాలపై ఆయన ఆశువుగా మాట్లాడేవారు. ఆంగ్లంలో అరగంట సేపు మాట్లాడిన తరువాత, ఆ వెన్వెంటనే అదే ఉపన్యాసాన్ని ఆయన హిందుస్థానీలో వెలువరించేవారు. అది దోషరహితంగా ఉండేదని నా భారతీయ స్నేహితులు చెప్పేవారు' అని క్రాకర్ రాశారు.విషపూరిత పక్షపాత వైఖరులతో భాషా కాలుష్యానికి అవధులులేకుండా పోతున్న కాలంలో మనం నివసిస్తున్నాం. ఈ దృష్ట్యా నెహ్రూ గురించి క్రాకర్ చెప్పిన మాటలను సదా గుర్తుంచుకోవల్సిన అవసరమున్నది. 'నెహ్రూ ఎప్పుడూ భావాల విషయంలో మాత్రమే వాదన చేసేవారు. ఆయన లక్ష్యాలు ఎంత ఉన్నతంగా ఉండేవో వాటిని సాధించేందుకు ఆయన అనుసరించే పద్ధతులూ అంతే సమున్నతంగా ఉండేవి' (ఈ రెండు సుగుణాలను ఆయన గాంధీ నుంచి అలవర్చుకున్నారు. నెహ్రూ స్వభావం, వ్యక్తిత్వంపై మహాత్మాగాంధీ ప్రభావం గురించి సమగ్రంగా వివరించకపోవడం క్రాకర్ పుస్తకంలో ఒక ప్రధాన లోపమని నేను భావిస్తున్నాను). అబ్రహాం లింకన్ వలే నెహ్రూ కూడా అధికారాన్ని ప్రజల శ్రేయస్సుకే ఉపయోగించిన నాయకుడు. భారతీయులకు, విశాల ప్రపంచానికి మేలు చేసేందుకు మాత్రమే ఆయన అధికారాన్ని కోరుకున్నారు. వ్యక్తిగత ప్రయోజనాలకు ఎన్నడూ ప్రాధాన్యమివ్వలేదని క్రాకర్ రాశారు.క్రాకర్ పుస్తకం ప్రతి పుటలోనూ లోతైన, ఆలోచనా పూర్వకమైన వ్యాఖ్యలు ఉన్నాయి. 1966లో తొలుత ప్రచురితమైన ఈ పుస్తకం నెహ్రూ, ఆయన పాలనా కాలం గురించి వచ్చిన ఉత్తమ గ్రంథాలలో ప్రముఖమైనది.

ఎడిటర్ చైతన్య

ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు రూ.10 కోట్లు విరాళం

మొదటిపేజీ తరువాయి

తిరుమల: తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్టుకు రూ.10 కోట్లు విరాళం అందింది. హైదరాబాద్‌కు చెందిన కొడాలి శ్రీకాంత్ అనే భక్తుడు తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు శుక్రవారం ఈ విరాళాన్ని ప్రకటించారు. ఈ మేరకు దాత శ్రీవారి ఆలయంలోని రంగ నాయకుల మండపంలో తితిదే అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరికి విరాళం చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా దాతను అదనపు ఈవో అభినందించారు. వారి వెంట తితిదే సీవీఎస్వో మురళీకృష్ణ ఉన్నారు.

తలుపులు మూసేస్తే.. ఆరోగ్యానికి పొగే!

మొదటిపేజీ తరువాయి

మూసిఉన్న గదిలో రాత్రంతా మస్కిటో కాయిల్ వెలిగిస్తే.. అది దాదాపు 100 సిగరెట్లను కాల్చడం ద్వారా వచ్చే పొగతో సమానం. ఇవి మండినప్పుడు వెలువడే పొగలో అలెత్రిన్, ప్రాలెత్రిన్, బెంజీన్, కార్బన్ మోనాక్సైడ్ లాంటి ప్రమాదకరమైన రసాయనాలు, సూక్ష్మ ధూళి కణాలు (పీఎం 2.5) ఉంటాయి. ఫార్మాల్డిహైడ్ వంటి క్యాన్సర్ కారకం విడుదలవుతుంది. ఇవన్నీ.. గదిలోనే పేరుకుపోయి పీల్చే గాలి ద్వారా నేరుగా శరీరంలోకి ప్రవేశిస్తాయి.

వారంలో 5 లేదా అంతకంటే ఎక్కువ రోజులు మస్కిటో కాయిల్స్ వినియోగించే వారిలో శ్వాసకోశ సంబంధిత సమస్యలు ఎక్కువగా ఉంటాయని తమిళనాడు గ్రామీణ ప్రాంతాల్లో చేసిన అధ్యయనంలో వెల్లడైంది.

ఈ పొగతో ఊపిరితిత్తుల సహజ రక్షణ వ్యవస్థ దెబ్బతిని, దీర్ఘకాలిక అనారోగ్యానికి దారితీసే ప్రమాదం ఉందని నిపుణులు తెలియజేస్తున్నారు. వీటిలో సువాసన వచ్చేందుకు ఉపయోగించే సీసం, నికెల్, క్రోమియం వంటి రసాయనాలు ఊపిరితిత్తులకు హానికరమని సూచిస్తున్నారు.

మూసిఉన్న గదిలో మస్కిటో కాయిల్స్ కాల్చడం దీర్ఘకాలంలో శ్వాసకోశ సంబంధిత వ్యాధులు, చర్మ వ్యాధులకు కారణమవుతాయని.. 2019లో ఆగ్రాకు చెందిన బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయం నిర్ధారించింది.

ఒక మస్కిటో కాయిల్ నుంచి వెలువడే పొగ దాదాపు 75 నుంచి 100 సిగరెట్లు కాల్చడం ద్వారా వచ్చే పొగతో సమానమని.. తమిళనాడు, కర్ణాటకకు చెందిన ఛాతీ వైద్య నిపుణుల అధ్యయనం వెల్లడించింది.

ఆరోగ్యంపై ప్రభావాలు

శ్వాసకోశ సమస్యలు: కాయిల్స్ నుంచి వెలువడే పొగ ముక్కు, గొంతు, శ్వాసనాళాల లోపలి పొరలపై ప్రభావం చూపిస్తుంది. దీనివల్ల దగ్గు, గొంతువాపు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి సమస్యలు తలెత్తుతాయి.

ఆస్తమా.. మరింత తీవ్రం: ఆస్తమా లేదా ఇతర శ్వాసకోశ సంబంధ వ్యాధులు ఉన్నవారికి ఈ పొగ అత్యంత ప్రమాదకరం. ఇది ఆస్తమా తీవ్రతను మరింత పెంచుతుంది. పిల్లల్లో రాత్రిళ్లు దగ్గు రావడం, శ్వాస సమస్యలు పెరగడానికి మస్కిటో కాయిల్స్ పొగ కూడా ఒక కారణం.

ప్రమాదకరం.. కార్బన్ మోనాక్సైడ్: మూసిఉన్న గదిలో మస్కిటో కాయిల్స్ కాల్చడం ద్వారా గాలిలో ఆక్సిజన్ శాతం తగ్గి కార్బన్ మోనాక్సైడ్ పెరుగుతుంది. ఇది రక్తంలోని హిమోగ్లోబిన్‌తో కలిసి ఆక్సిజన్ సరఫరాను తగ్గిస్తుంది. దీనివల్ల తలనొప్పి, వికారం, అలసట వంటి లక్షణాలు కనిపిస్తాయి. రక్తంలో దీని మోతాదు అధికమైతే ప్రాణాంతకం కావచ్చు.

ఇతర సమస్యలు: కళ్లలో మంట, కళ్ల నుంచి నీరు కారడం, ముక్కు కారడం వంటి అలర్జీ సమస్యలు వస్తాయి.

ప్రధాని మోదీని నిలదీస్తారా?.. తలవంచి తిరిగొస్తారా?: హరీశ్‌రావు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణ నీటి ప్రయోజనాల విషయంలో ప్రధానమంత్రిని.. సీఎం రేవంత్‌రెడ్డి, ఉత్తమ్ నిలదీయగలరా? అని మాజీ మంత్రి హరీశ్‌రావు (ఝతీఅంష్ట్ర ఝశీ) ప్రశ్నించారు. "దిల్లీ పర్యటనలో ప్రధాని మోదీని నిలదీస్తారా? లేక తలవంచి తిరిగొస్తారా? రాష్ట్రానికి రావాల్సిన 968 టీఎంసీల హక్కుపై ప్రధాని నుంచి హామీ కావాలి. ఇచ్చంపల్లి ప్రాజెక్టు కాదని.. పోలవరం ప్రాజెక్టు ప్రారంభిస్తే సహించేది లేదు. రాష్ట్ర నీటి హక్కుల కోసం బీఆర్ఎస్ మరో ప్రజా ఉద్యమం చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం, కేంద్రం వివక్ష వల్ల తీరని అన్యాయం జరుగుతోంది. ఏపీ సీఎం చంద్రబాబు చెప్పినట్లు చేస్తే.. రేవంత్, ఉత్తమ్ చరిత్ర హీనులుగా మిగిలిపోతారు. గోదావరి-కావేరి అనుసంధాన ప్రాజెక్టును ఇచ్చంపల్లి నుంచే చేపట్టాలి" అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

సీసీటీవీ నిఘాతో 40 గ్రాముల బంగారు కడియం గుర్తింపు.. భక్తురాలికి అప్పగింత



తిరుమల: తిరుమలలో శ్రీవారి దర్శనానికి వచ్చిన హైదరాబాద్‌కు చెందిన భక్తురాలు శ్రీపాద రాజ శృతి ప్రసాదం పంపిణీ కేంద్రం సమీపంలోని తాగునీటి పాయింట్ వద్ద అనుకోకుండా సుమారు 40 గ్రాముల బంగారు కడియాన్ని శుక్రవారం పోగొట్టుకున్నారు. తితిదే విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ సిబ్బంది సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా గుర్తించి, తిరిగి ఆమెకు అందజేశారు. భక్తురాలి చేతి నుంచి కడియం జారిపడిన విషయాన్ని వెనుక ఉన్న కొంతమంది భక్తులు గుర్తించి తీసుకున్నారు. ఈ ఘటనను కమాండ్ కంట్రోల్ సిబ్బంది సీసీటీవీ కెమెరాల ద్వారా గుర్తించి వెంటనే అప్రమత్తమయ్యారు. సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించి కడియాన్ని గుర్తించారు. అనంతరం భక్తురాలికి అప్పగించినట్లు ఏవీఎస్వో వెంకటరమణ తెలిపారు. తన విలువైన బంగారు కడియం తిరిగి లభించడంతో భక్తురాలు ఆనందం వ్యక్తం చేస్తూ తితిదే విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

గిగ్ వర్కర్లకు భరోసా..

మొదటిపేజీ తరువాయి

అక్టోబర్ నాటికి వారి ఒక్కొక్కరి సంపద 2.2 బిలియన్ డాలర్లు ఉండగా... తాజాగా అది రెట్టింపయింది. ఫోర్బ్స్ కథనం ప్రకారం.. బెంచ్ మార్క్, జనరల్ కెటలిస్ట్, ఎన్విడియా, సేల్స్‌ఫోర్స్ లాంటి అగ్రగామి సంస్థలు కూడా ఇందులో పెట్టుబడులు పెట్టాయి. అత్యంత పిన్న వయస్సులో (22 ఏళ్లు) బిలియనీర్లుగా ఎదిగి గతేడాదే ఈ ముగ్గురూ చరిత్ర సృష్టించారు. ఫేస్‌బుక్ వ్యవస్థాపకుడు మార్క్ జూకర్‌బర్గ్ 23 ఏళ్ల వయసులో బిలియనీర్ కాగా.. పాలీ మార్కెట్ సీఈవో షైనే కోప్లాన్ 27 ఏళ్ల వయసులో ఆ మార్క్‌ను అందుకున్నారు. వారిని దాటేసి ఈ ముగ్గురూ ముందువరుసలో ఉన్నారు.

వారిద్దరూ ఇండో అమెరికన్లు

ఇంతటి ఘనత సాధించిన ముగ్గురిలో ఆదర్శ్ హిరేమత్, సూర్య మిధా భారతీయ సంతతికి చెందిన వారు. వారి పూర్వీకులు దిల్లీ నుంచి అమెరికా వెళ్లి స్థిరపడ్డారు. వీరిద్దరూ కాలిఫోర్నియాలోని శాన్‌జోస్ పాఠశాలలో చదువుకున్నారు. స్కూల్‌లో నిర్వహించిన చర్చా కార్యక్రమాల్లో ఒకే జట్టులో సభ్యులుగా ఉండేవాళ్లు. అలా ఒకే ఏడాది మూడు జాతీయ పాలసీ డిబేట్ ఛాంపియన్‌షిప్‌లను సొంతం చేసుకున్నారు. ఇలాంటి చర్చా కార్యక్రమాల్లోనే బ్రెందన్ పూడీ వీళ్లకు పరిచయమయ్యారు. అలా ముగ్గురూ స్నేహితులుగా మారి.. 2023లో 'మెర్కర్' స్టార్టప్ సంస్థను స్థాపించారు.

గిగ్ వర్కర్లకు కాంగ్రెస్ పార్టీ పూర్తి అండగా ఉంటుంది: రాహుల్‌గాంధీ

మొదటిపేజీ తరువాయి

"గతంలో గిగ్ వర్కర్లతో భేటీలో పలు సమస్యలు పంచుకున్నారు. మీ సంక్షేమం కోసం ఇచ్చిన హామీని నేడు పూర్తి చేస్తున్నాం. ఇప్పటి వరకు గిగ్‌వర్కర్ల సమాచారానికి సంబంధించిన వివరాలు లేవు. మీ శ్రమకు సంబంధించి ఎంత ప్రతిఫలం లభిస్తుందో తెలియదు. మీ సమాచార వివరాలను ఈ చట్టం ద్వారా పొందవచ్చు. డెలివరీ, శ్రమ, ప్రతిఫలం అన్ని వివరాలు మీ ఫోన్‌లోనే వస్తాయి. గిగ్‌వర్కర్లకు వైఫైతో కూడిన విశ్రాంత భవనం అందుబాటులోకి వస్తుంది. హైదరాబాద్ సహా రాష్ట్రంలోని అన్ని పట్టణాల్లో విశ్రాంత భవనాలు నిర్మిస్తాం"

"గిగ్ వర్కర్లకు ప్రభుత్వం రూ.5 లక్షల ప్రమాద బీమా, రూ.10 లక్షల ఆరోగ్య బీమా అందిస్తోంది. పింఛన్, సామాజిక భద్రత, పొదుపు కోసం చర్యలు చేపట్టాం. ప్రతి డెలివరీలో ఒక శాతం నగదు గిగ్ వర్కర్ల బ్యాంకు ఖాతాలో జమ అవుతుంది. గిగ్ వర్కర్ల బోర్డు ద్వారా మీ బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తాం. గిగ్ వర్కర్ల శ్రమ, ఫలితం కంపెనీలకే దక్కేలా కేంద్రం చర్యలు ఉన్నాయి. కానీ, కాంగ్రెస్ పార్టీ గిగ్‌వర్కర్లకు పూర్తి అండగా ఉంటుంది" అని రాహుల్ తెలిపారు.

బాలల అభ్యున్నతితోనే రాష్ట్ర ప్రగతి.. దేశ ప్రగతి: చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

అమరావతి: జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా బాలలందరికీ ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారుల భవిష్యత్తుకు భరోసా కల్పించేలా విద్య, నైపుణ్యాలు, విలువలతో కూడిన సమగ్ర వికాసానికి కట్టుబడి ఉన్నామని చంద్రబాబు స్పష్టం చేశారు. నేటి బాలలే రేపటి యువత.. దేశ భవితకు పునాదులని తెలిపారు. పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారి కలలను సాకారం చేసేలా ఆత్మవిశ్వాసంతో తీర్చిదిద్దడం అందరి బాధ్యతన్నారు. బాలల అభ్యున్నతితోనే రాష్ట్రం, దేశ ప్రగతి సాధ్యమని ఆకాంక్షించారు. రేపటి గొప్ప భవిష్యత్తుకు చిన్నారులే పునాదులని మంత్రి లోకేశ్ అన్నారు.

మృతుల కుటుంబాలకు హోంమంత్రి అనిత పరామర్శ

మొదటిపేజీ తరువాయి

నక్కపల్లి: అనకాపల్లి జిల్లా కొత్త రేవు పోలవరం వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ముగ్గురు యువకుల కుటుంబాలను హోం మంత్రి వంగలపూడి అనిత శనివారం పరామర్శించారు. ఎస్. రాయవరం మండలం గుర్రాజుపేటకు చెందిన ఆరుగురు యువకులు కారులో రేవు పోలవరం వెళ్లి తిరిగి వస్తుండగా అదుపుతప్పి కొత్త రేవు పోలవరం వద్ద విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో ముగ్గురు యువకులు మృతి చెందారు. విషయం తెలుసుకున్న అనిత విశాఖలో చికిత్స పొందుతున్న ముగ్గురు యువకులను పరామర్శించారు. అనంతరం కొత్త రేవు పోలవరం చేరుకొని ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. నక్కపల్లి ప్రభుత్వాసుపత్రికి వచ్చి మృతుల కుటుంబీకులతో మాట్లాడి ఓదార్చారు. ప్రభుత్వం తరఫున అన్ని సహాయ సహకారాలు అందిస్తామని మృతుల కుటుంబాలకు చేదోడువాదోడుగా ఉంటామని హామీ ఇచ్చారు.

మధుమేహంపై అవగాహనకు మెగా వాకథాన్

మొదటిపేజీ తరువాయి

- మధుమేహంపై అవగాహన, ఆరోగ్యకర జీవనశైలే లక్ష్యం.
- ముఖ్య అతిథిగా పోలీస్ కమిషనర్ శంక బ్రత బాగ్చి.
- 'వాక్ విత్ ఆరా 2026' పేరుతో నిర్వహణ.
- వైద్యులు, పోలీసులు, యువత పాల్గొనడం.

రామనగర్: ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా విశాఖ బీచ్‌రోడ్డులో శనివారం ఉదయం మెగా వాకథాన్ నిర్వహించారు. 'వాక్ విత్ ఆరా 2026' పేరుతో చేపట్టిన ఈ కార్యక్రమంలో పలువురు వైద్యులు, ఆరోగ్య నిపుణులు, పోలీసు అధికారులు, యువత పాల్గొన్నారు. మధుమేహంపై అవగాహన కల్పించడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. నగర పోలీస్ కమిషనర్ శంక బ్రత బాగ్చి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని రాహుల్ గాంధీ కించపరుస్తున్నారు: ఈటల రాజేందర్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ఎన్నికల సంఘం, సుప్రీం కోర్టు వ్యవస్థల్ని అపహాస్యం చేసేలా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మాట్లాడుతున్నారని భాజపా ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. భారతదేశం అతిగొప్ప ప్రజాస్వామిక దేశమని నెహ్రూ నుంచి నేటి వరకు చెబుతున్నారని, కానీ, రాహుల్ మాత్రం ప్రజాస్వామ్యాన్ని కించపరుస్తూ.. నియంతృత్వ దేశమని ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇదే ఈసీ వ్యవస్థ, ఇదే సుప్రీం కోర్టు ఆనాటి నుంచి ఉందని గుర్తించాలన్నారు. చివరికి సైనికులను కూడా రాహుల్ కించపరుస్తున్నారని అన్నారు. ఎక్కడా స్కామ్‌లు, అవినీతి లేకుండా దేశం గర్వించేలా ప్రధాని మోదీ పాలన కొనసాగిస్తున్నారని స్పష్టం చేశారు.

జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
ఆదివారం నవంబర్ 15, 2026

తెలంగాణలో పాలసీ పెరాలసిస్ లేదు

రాష్ట్రంలో పెట్టుబడులకు సంపూర్ణ భద్రత
తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పునరుద్ఘాటన
విద్య, వైద్యం, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత
2034 నాటికి లక్ష కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ
2047 నాటికి మూడు లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం
దేశ జీడీపీలో తెలంగాణ వాటా 10 శాతానికి పెంచాలని సంకల్పం
ఆరోగ్య రంగంలో పీహెచ్ఎఫ్ఐ కీలక పాత్ర పోషిస్తుంది
పెట్టుబడిదారులకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుంది: సీఎం రేవంత్



హైదరాబాద్: నవంబర్ 14 జన తెలంగాణ

తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు వచ్చే పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని, రాష్ట్రంలో విధానపరమైన గందరగోళం లేదని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణకు పాలసీ పెరాలసిస్ లేదని, పెట్టుబడులకు అవసరమైన భూములు, నీళ్లు, అనుమతులు, మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక విధానాలు రూపొందించామని చెప్పారు. విద్య, వైద్యం, పరిశ్రమలు, సేవారంగాల్లో రాష్ట్రాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే తమ లక్ష్యమని తెలిపారు. తెలంగాణకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు రావడంతో పాటు హైదరాబాద్‌కు పెద్ద ఎత్తున పెట్టుబడులు రావడంలో ఐఎస్‌బీ, నల్సార్ వంటి విద్యాసంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని సీఎం అన్నారు. వైద్య రంగంలోనూ హైదరాబాద్‌కు అంతర్జాతీయ గుర్తింపు తీసుకొచ్చేందుకు పీహెచ్ఎఫ్ఐ వంటి సంస్థలు దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే సనత్‌నగర్ టిమ్స్ ఆస్పత్రిని ప్రారంభించుకున్నామని, మిగతా టిమ్స్ ఆస్పత్రులను కూడా అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. గోషామహల్‌లో ఉస్మానియా ఆస్పత్రిని కొత్తగా నిర్మిస్తున్నామని, ఆస్పత్రుల అభివృద్ధి కోసం మొత్తం రూ.12 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని వెల్లడించారు. దేశంతో పాటు మధ్యప్రాచ్య, ఆసియా దేశాలు కూడా పెట్టుబడుల కోసం హైదరాబాద్ వైపు చూస్తున్నాయని చెప్పారు. గత నాయకులు తీసుకున్న దూరదృష్టితో కూడిన నిర్ణయాలే నేటి హైదరాబాద్ అభివృద్ధికి పునాదులని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో దేశంలో అక్షరాస్యత కేవలం 12 శాతం మాత్రమే ఉండేదని, ఆహార కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ విద్య, నీటిపారుదల రంగాలకు ప్రాధాన్యత ఇచ్చారని, ఐఐటీ ఖరగ్‌పూర్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలకు పునాదులు వేశారని చెప్పారు. శ్రీశైలం, భాక్రా నంగల్ వంటి ప్రాజెక్టుల నిర్మాణంతో వ్యవసాయానికి నీటి వసతి పెరిగిందని, దేశం ఆహార కొరత నుంచి మిగులు ఆహార ధాన్యాల స్థాయికి చేరుకుందని వివరించారు. రాజీవ్ గాంధీ తీసుకొచ్చిన సాంకేతిక మార్పులు దేశంలో సమాచార సాంకేతిక రంగం అభివృద్ధికి బాటలు వేశాయని సీఎం అన్నారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో చదువుకున్న అనేక మంది విద్యార్థులు ప్రపంచంలోని ప్రముఖ ఫార్చ్యూన్ 500 కంపెనీల్లో ఉన్నత పదవుల్లో రాణిస్తున్నారని గుర్తు చేశారు. దేశంలోని ప్రతి గ్రామానికి విద్య చేరినా, నాణ్యమైన విద్య అందించడంపై ఇంకా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు.

తెలంగాణ పిల్లలు... ప్రపంచంతో పోటీ పడాలి: సీఎం రేవంత్ తెలంగాణలోని మారుమూల గ్రామంలో ఉన్న విద్యార్థి కూడా న్యూయార్క్ వరల్డ్ ట్రేడ్ సెంటర్‌లో పనిచేసే వారితో పోటీపడే స్థాయికి ఎదగాలని రాష్ట్ర సీఎం రేవంత్ ఆకాంక్షించారు. పీవీ నరసింహారావు తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణలు దేశానికి కొత్త దిశ చూపాయని చెప్పారు. రాష్ట్రంలో గతంలో చంద్రబాబు, వైఎస్ రాజశేఖరరెడ్డి, కేసీఆర్ ప్రభుత్వాలు తీసుకొచ్చిన మంచి విధానాలను తమ ప్రభుత్వం కూడా కొనసాగిస్తోందన్నారు. రాజకీయంగా, వ్యక్తిగతంగా విభేదాలు ఉండవచ్చని, కానీ అభివృద్ధికి ఉపయోగపడే విధానాలను మాత్రం కొనసాగించాలన్నదే తమ అభిప్రాయమని స్పష్టం చేశారు. పెట్టుబడిదారులు, విద్యాసంస్థల విషయంలో తమకు ఎలాంటి వివక్ష లేదన్నారు. ప్రపంచ ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలు హైదరాబాద్‌లో తమ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాయని, ఇక్కడే అంతర్జాతీయ స్థాయి విద్య అందుబాటులోకి వస్తోందని చెప్పారు. తెలంగాణను 2047 నాటికి అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌ను రూపొందించామని సీఎం తెలిపారు. హైదరాబాద్‌కు ఔటర్ రింగ్ రోడ్డు గొప్ప వరమని, దాని లోపల సుమారు కోటి 34 లక్షల మంది నివసిస్తున్నారని చెప్పారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న పరిశ్రమలను బయటకు తరలిస్తూ ఈ ప్రాంతాన్ని సేవారంగానికి కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. ఔటర్ రింగ్ రోడ్డు అవతల రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని, 160 కిలోమీటర్ల రహదారికి టెండర్లు పిలిచామని తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్డు చుట్టూ సుమారు 10 వేల చదరపు కిలోమీటర్ల పరిధిలో తయారీ రంగాన్ని అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. రీజినల్ రింగ్ రోడ్డు అవతలి ప్రాంతాన్ని రేర్‌గా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రపంచ స్థాయి దిగ్గజ కంపెనీలను తెలంగాణకు ఆహ్వానిస్తున్నామని, పెట్టుబడులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ఆదాయంలో సుమారు 65 శాతం హైదరాబాద్ పరిసర ప్రాంతాల నుంచే వస్తోందని సీఎం తెలిపారు. దేశంలోనే అత్యధిక తలసరి ఆదాయం కలిగిన జిల్లాగా రంగారెడ్డి నిలిచిందని చెప్పారు. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దడమే తమ లక్ష్యమన్నారు. దేశ జీడీపీలో తెలంగాణ వాటా 10 శాతానికి చేర్చేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం ఉందని, పారిశ్రామికవేత్తలు ఎలాంటి సందేహాలు లేకుండా పెట్టుబడులు పెట్టవచ్చని సీఎం భరోసా ఇచ్చారు. రాఫెల్ యుద్ధ విమానాలకు సంబంధించిన విడిభాగాలు కూడా హైదరాబాద్‌లోని జీఎంఆర్ పరిధిలో తయారవుతున్నాయని చెప్పారు. 1960వ దశకంలో నెహ్రూ, ఇందిరాగాంధీ చొరవతో హైదరాబాద్‌లో ఐడీపీఎల్ ఏర్పాటు కావడం వల్లే రాష్ట్రంలో ఫార్మా రంగానికి పునాదులు పడ్డాయని గుర్తుచేశారు. పరిశోధన, అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం వల్ల హైదరాబాద్ ఫార్మా రంగంలో ప్రపంచ స్థాయి గుర్తింపు సాధించిందన్నారు. దేశంలోని బల్క్ డ్రగ్స్ ఉత్పత్తిలో 40 శాతం హైదరాబాద్‌లోనే జరుగుతోందని తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాత ఫార్మా సంస్థ ఎలీ లిల్లీ హైదరాబాద్‌లో ఒక బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టేందుకు ముందుకొస్తోందని చెప్పారు. అనేక అంతర్జాతీయ సంస్థలు గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లను హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తున్నాయని తెలిపారు. గత ప్రభుత్వాలు తీసుకొచ్చిన పారిశ్రామిక విధానాలను తమ ప్రభుత్వం కొనసాగిస్తోందని, పెట్టుబడిదారులకు అన్ని విధాలుగా సహకరిస్తుందని స్పష్టం చేశారు. వైద్య రంగానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని సీఎం అన్నారు. ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రతి ఏటా సుమారు రూ.2,500 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. క్యాన్సర్‌ను నోటిఫైడ్ వ్యాధిగా గుర్తించి, రాష్ట్రంలో రోగుల వివరాలను సేకరించామని చెప్పారు. తెలంగాణ డేటా రిచ్ స్టేట్ అని, ఆరోగ్యశ్రీ ద్వారా సేకరించిన సమాచారాన్ని విశ్లేషిస్తే ఏ ప్రాంతంలో ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్నాయో తెలుసుకోవచ్చని వివరించారు. ఫ్లోరైడ్ సమస్యతో పాటు మూసీ కాలుష్యం నల్గొండ జిల్లా ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోందని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా పుట్టబోయే పిల్లల ఆరోగ్యంపై కూడా దుష్ప్రభావం పడుతోందని చెప్పారు. మూసీని ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని, నల్గొండ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలంటే మూసీ శుద్ధి తప్పనిసరని స్పష్టం చేశారు. పీహెచ్ఎఫ్ఐ ప్రాజెక్టును 2028 జూన్ 2 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని సీఎం తెలిపారు. ఈ సంస్థ ఏర్పాటుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని హామీ ఇచ్చారు. పీహెచ్ఎఫ్ఐ హైదరాబాద్‌కు అంతర్జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు తీసుకొస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సంస్థ అభివృద్ధికి అవసరమైన సహకారం అందించడమే కాకుండా, తాను స్వయంగా బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా ప్రకటించారు.

రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాం

గిగ్ వర్కర్ల సంక్షేమం, భద్రత కోసం చారిత్రాత్మక చట్టం తీసుకొచ్చాం
కార్మికుల హక్కులు, గౌరవం, సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నాం
నెహ్రూ జయంతి రోజున రాహుల్ గాంధీ చేతుల మీదుగా చట్టం అమలుకు శ్రీకారం చుట్టడం ఆనందంగా ఉంది
శక్తి, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి

హైదరాబాద్, నవంబర్ 14:జన తెలంగాణ

గిగ్ వర్కర్ల సంక్షేమం, భద్రత కోసం రాహుల్ గాంధీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణలోకి తీసుకొచ్చిందని శక్తి, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ గిగ్ వర్కర్లకు ఇచ్చిన మాట ప్రకారం ప్రత్యేక గిగ్ వర్కర్ల చట్టాన్ని తీసుకొచ్చామని తెలిపారు. నవంబర్ 14న మాజీ ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా రాహుల్ గాంధీ చేతుల మీదుగా ఈ చట్టం అమలుకు శ్రీకారం చుట్టడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

హైదరబాద్‌లోని జయభేరి గ్రౌండ్‌లో శనివారం నిర్వహించిన గిగ్ వర్కర్ల భారీ సభలో గిగ్ వర్కర్ల సామాజిక భద్రత, సంక్షేమ పథకాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రారంభించారు. గిగ్ వర్కర్స్ చట్టానికి సంబంధించిన విధివిధానాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు గడ్డం వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనర్సింహా, సీతక్క, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు , గిగ్ వర్కర్లు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమానికి ఎప్పుడూ పెద్దపీట వేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ, గాంధీ కుటుంబం దేశ అభివృద్ధి, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమానికి విశేష కృషి చేశాయని గుర్తుచేశారు. దేశంలో భారీ పరిశ్రమలు, ప్రభుత్వ రంగ సంస్థల ఏర్పాటుతో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనే దూరదృష్టితో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పనిచేశారని, ప్రభుత్వ రంగ సంస్థలను దేశ అభివృద్ధికి దేవాలయాలుగా అభివర్ణించారని తెలిపారు.

మహిళలకు రాజకీయాల్లో భాగస్వామ్యం కల్పించేందుకు రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ వ్యవస్థలో మహిళా రిజర్వేషన్లకు పునాది వేశారని, నేడు దేశంలో కనిపిస్తున్న ఐటీ విప్లవానికి ఆయన తీసుకొచ్చిన ఆధునిక సాంకేతిక విధానాలు పునాది వేశాయని తెలిపారు.

భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ గిగ్ వర్కర్ల సమస్యలను స్వయంగా తెలుసుకున్నారని మంత్రి తెలిపారు. జొమాటో, స్విగ్గీ తదితర ప్లాట్‌ఫామ్‌లలో పనిచేస్తున్న లక్షలాది మంది కార్మికులకు ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత లేకపోవడాన్ని గుర్తించి, వారి సమస్యలకు పరిష్కారం చూపాలని, సంక్షేమానికి చట్టబద్ధమైన రక్షణ కల్పించాలని సూచించారని వివరించారు.

రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని అమలు చేసే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం గిగ్ వర్కర్స్ చట్టాన్ని తీసుకొచ్చిందని, ఈ చట్టం ద్వారా గిగ్ వర్కర్లకు సంక్షేమం, సామాజిక భద్రత, ప్రమాద బీమా వంటి ప్రయోజనాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు.

కార్మికుల సంక్షేమంతో పాటు యువతకు ఆధునిక సాంకేతిక నైపుణ్యాలు అందించి ఉపాధి అవకాశాలు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా పరిశ్రమలకు అవసరమైన నైపుణ్య శిక్షణను యువతకు అందిస్తున్నామని తెలిపారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం కార్మికుల హక్కులు, సంక్షేమం, యువత ఉపాధికి ప్రాధాన్యత ఇస్తోందని, గిగ్ వర్కర్లకు చట్టబద్ధమైన రక్షణ కల్పించడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు.

గిగ్ వర్కర్ల సభకు ముందు శిల్పారామం నుంచి జయభేరి గ్రౌండ్ వరకు నిర్వహించిన బైక్ ర్యాలీలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి గిగ్ వర్కర్లతో కలిసి పాల్గొన్నారు. గిగ్ వర్కర్ల సమస్యలు, హక్కులు, సంక్షేమం పట్ల ప్రభుత్వ నిబద్ధతను చాటుతూ ఈ ర్యాలీ సాగింది.

భారత్-చైనా సరిహద్దు క్రియాశీలంగా మారింది: జైశంకర్

దిల్లీ: భారత్-చైనా సరిహద్దు (ూఅఅవ శీట ూష్ఝశ్రీ జశీఱ్తీశీశ్రీ) మునుపటికంటే క్రియాశీలంగా మారిందని, సరిహద్దు వెంబడి సైనికులను మోహరించాల్సిన అవసరం ఉందని విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ (జ్ఝీఅంష్ట్రుఅఝితీ) అన్నారు. 2020లో గల్వాన్ ఘటన తర్వాత వాస్తవాధీన రేఖ (ఎల్‌వోసీ) వెంబడి భారత్ సైనిక సామర్థ్యాలను బలోపేతం చేసుకుందన్నారు. సరిహద్దులో మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ఆయన వెల్లడించారు. దిల్లీలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... ఎల్‌వోసీ వెంబడి ప్రతిష్టంభనను తొలగించేందుకు ఇరుదేశాలు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు.

" పత్రికల్లో, టీవీల్లో మీరు చూసే ఉంటారు. సరిహద్దుల్లో సొరంగ మార్గం ఏర్పాటు చేసుకున్నాం, సరికొత్త టెక్నాలజీతో వంతెనలు, విమానాశ్రయాలు ఏర్పాటు చేసుకున్నాం. భారత్-చైనా సరిహద్దుల్లో మునుపటి పరిస్థితులు లేవు. అందుకే నిరంతర ప్రాతిపదికన మరింత సైనిక శక్తి అవసరమవుతోంది. ఇప్పటికే ఆ దిశగా చర్యలు చేపట్టడం వల్లే.. అత్యవసర పరిస్థితుల్లో ఆగమేఘాల మీద సైనికదళాలను మోహరించడం సాధ్యపడింది" అని జైశంకర్ అన్నారు.



2014 ముందు వరకు సరిహద్దు మౌలిక సదుపాయాలు నిర్లక్ష్యానికి గురయ్యాయని జైశంకర్ విమర్శించారు. దీనికి సంబంధించిన ఆధారాలు కూడా ఉన్నాయన్నారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. రక్షణ మౌలిక సదుపాయాల కల్పనలో వేగం పెరిగిందన్నారు. క్షేత్ర స్థాయికి వెళ్లి పరిశీలిస్తే సరిహద్దుల్లో ఏటా ఎన్నికిలోమీటర్ల మేర రోడ్లు వేశారు. సొరంగాల తవ్వకం ఎలా జరిగింది. రక్షణ చర్యలకు వీలుగా వాటి నిర్మాణం చేపట్టారా? లేదా? తదితర విషయాలు తెలుస్తాయని ఆయన అన్నారు.

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రెండో రోజు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం -- 76 వార్డుల్లో విస్తృతంగా పారిశుధ్య పనులు

హైదరాబాద్, నవంబర్ 14, జన తెలంగాణ



సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేపట్టిన ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా, రెండో రోజు లి"పారిశుధ్య సేవలు అందని మరియు నిర్లక్ష్యానికి గురైన ప్రాంతాల పరిశుభ్రత"లి అనే అంశంపై 14.11.2026 (శనివారం) నాడు అన్ని జోన్ల పరిధిలోని మొత్తం 76 వార్డుల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా మొత్తం లి179 చెత్త పేరుకుపోయే ప్రాంతాలను (+ఖతీఝస్త్రవ ఎబశ్రీఅవఝీఎశ్రీవ ూశీఅఱ్ం -- +ఎూం)లి పూర్తిగా శుభ్రం చేశారు. అలాగే 147.5 రోడ్డు మార్గాలు ప్రాంతాల్లో పారిశుధ్య పనులు చేపట్టారు. 64 ఖాళీ స్థలాల్లోలి చెత్తను తొలగించి శుభ్రపరిచే పనులు నిర్వహించారు.

ఈ పారిశుధ్య కార్యక్రమంలో మొత్తం 161 వాహన ట్రిప్పుల ద్వారా సుమారు 197.88 మెట్రిక్ టన్నుల చెత్తనులిలి సేకరించి తరలించారు. అదనంగా, నిరుపయోగంగా వదిలివేయబడిన వాహనాలకు సంబంధించి 64 నోటీసులు జారీ చేశారు.

ముఖ్యంగ పారిశుధ్య సేవలు సక్రమంగా అందని, పరిమితంగా అందుతున్న మరియు నిర్లక్ష్యానికి గురైన ప్రాంతాలతో పాటు కొత్తగా అభివృద్ధి చెందుతున్న కాలనీలు, విస్తరించిన లేఅవుట్లపై ప్రత్యేక దృష్టి సారించారు. ఆయా ప్రాంతాల్లో పారిశుధ్య లోపాలను గుర్తించి పరిష్కరించడంతో పాటు, నిరంతర పారిశుధ్య సేవలు అందేలా చర్యలు చేపట్టారు.

సైబరాబాద్ పరిధిలోని అన్ని వార్డుల్లో సమగ్ర పారిశుధ్య నిర్వహణను మెరుగుపరచడం, చెత్త పేరుకుపోయే ప్రాంతాలను పూర్తిగా నిర్మూలించడం, ప్రజలకు పరిశుభ్రమైన మరియు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించడం ఈ ప్రత్యేక కార్యక్రమం ప్రధాన లక్ష్యం.

క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ, పారిశుధ్య సిబ్బంది సమన్వయంతో కూడిన కృషి మరియు స్థానిక ప్రజల భాగస్వామ్యంతో సైబరాబాద్‌ను పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దేందుకు జవీజ కట్టుబడి ఉంది.

భారత్ సమ్మిట్ ప్రపంచ శాంతి, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయానికి వేదిక -- బండి రమేష్

కూకట్పల్లి నవంబర్ 14 జన తెలంగాణ



హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రతిష్టాత్మకమైన భారత్ సమ్మిట్ (దీష్ట్రుతీఫ్ ూబఎఎఱ్) కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ూజజ అధ్యక్షులు బి. మహేష్ కుమార్ పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి లిూజజ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ హాజరయ్యారు. ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యం, శ్రీరంగం, తూము వేణు, చున్నుపాస, తూము సంతోష్, మస్తాన్ రెడ్డి, రాజేష్ గౌడ్, చందర్ రావు, వాజిద్ పాషా, మల్లికార్జున్ యాదవ్, నరసింహ, అస్లాం, రమణ, రంగమోహన్, శివ చౌదరి, సచిన్, లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ..

భారత్ సమ్మిట్ అంతర్జాతీయ స్థాయిలో ఎంతో ప్రతిష్టాత్మకమైన కార్యక్రమమని, ప్రపంచంలోని 70 దేశాల నుంచి 1,000 మందికి పైగా ప్రతినిధులు, ప్రముఖ నాయకులు, మేధావులు పాల్గొనడం మన హైదరాబాద్‌కు, తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని అన్నారు.

ప్రపంచ శాంతి, ప్రజాస్వామ్య పరిరక్షణ, సామాజిక న్యాయం, పర్యావరణ పరిరక్షణ, అంతర్జాతీయ సహకారం వంటి కీలక అంశాలపై ఈ సమ్మిట్‌లో జరిగిన చర్చలు ప్రపంచ భవిష్యత్తుకు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజాస్వామ్య విలువలకు, సమానత్వానికి, సామాజిక న్యాయానికి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. రాహుల్ గాంధీ గారి నాయకత్వంలో ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ విలువల కాపాడటం, అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు.

ఇలాంటి అంతర్జాతీయ స్థాయి సదస్సులకు హైదరాబాద్ వేదిక కావడం తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టను ప్రపంచవ్యాప్తంగా మరింత పెంచుతుందని బండి రమేష్ పేర్కొన్నారు.

నవంబర్ 14 వేడుకలకు వేదికైన తమ్మిడికుంట ఆటపాటలతో సేదదీరిన చిన్నారులు

హైదరాబాద్, నవంబర్ 14: జన తెలంగాణ

హైడ్రా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన తమ్మిడికుంట చిన్నారుల దినోత్సవం నవంబర్ 14 వేడుకలకు వేదికయ్యింది. చిన్నారుల కేరింతలకు చిరునామాగా మారింది. ప్రతి రోజూ స్కూల్‌కు వెళ్లే విద్యార్థలు శనివారం నేరుగా తమ్మిడికుంటకు చేరుకుని చిల్డ్రన్స్ డే వేడుకలు చేసుకున్నారు. బాలానగర్‌లోని వాక్సన్ ఇంటర్నేషనల్ స్కూల్కు చెందిన 270 మంది చిన్నారులు చెరువు ప్లే ఏరియాలో తిరిగారు. ఓపెన్ జిమ్‌లో ఆడుకుని చిన్నారులు కేరింతలు కొట్టారు. కొత్తగా అందుబాటులోకి వచ్చిన పార్కులలో తిరిగారు. చెరువు కట్టపై పాత్‌వేలో నడిచారు. గజబోలో బోన్సాయ్ మొక్క దగ్గర కూర్చొని చెరువు వివరాలను తెలుసుకున్నారు. తమ్మిడికుంట పునరుద్ధరణకు ముందు ఎలా ఉండేది.. తర్వాత చెరువును హైడ్రా ఎలా అభివృద్ధి చేసింది.. పనులు జరుగుతున్నప్పుడు ఎలా ఉండేదనే వివరాలతో రూపొందించిన ఫొటో ప్రదర్శనను చిన్నారులు ఆసక్తిగా తిలకించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ నెల 11న తమ్మిడికుంటను ప్రారంభించగా.. తర్వాత వచ్చిన అతిథులయ్యారు చిన్నారులు.తమ్మిడికుంట అభివృద్ధికి సంబంధించి డీపీఆర్ రూపొందించిన సంస్థ విమోస్ టెక్నోక్రాట్స్ డైరెక్టర్ యూనస్ పర్వేజ్ చెరువు అభివృద్ధి తీరును వివరించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని.. నీటిని వృథా చేయరాదని చిన్నారులకు సూచించారు.

తమ్మిడికుంట ఎంతో ఆహ్లాదంగా ఉంది.

ఎండలు బాగున్నా ఇక్కడి వాతావరణం ఎంతో ప్రశాంతంగా ఉంది. పిల్లలు సేదదీరేందుకు గజబోలున్నాయి. ఆడుకునేందుకు ప్లే ఏరియాలు, ఓపెన్ జిమ్‌లు ఇలా అన్నీఅంతర్జాతీయ స్థాయిలో ఇక్కడ సమకూర్చారు. చెరువుల పునరుద్ధరణతో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్‌రెడ్డి గారు చరిత్రలో నిలిచిపోతారు. చెరువును ఇంతలా అభివృద్ధి చేసిన హైడ్రాకు ధన్యవాదాలు. ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు అని వాక్సన్ స్కూల్ టీచర్లు తెలిపారు. ఒకప్పుడు ఇక్కడ దుర్గంధంతో ఎవరూ రాలేని పరిస్థితులుండేవని.. నేడు ఇక్కడ ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొందని పేర్కొన్నారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
ఆదివారం నవంబర్ 15, 2026

బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలకు తగినట్లు ఓవర్ బర్డెన్ ను తొలగించాలి

కొత్తగూడెం రీజియన్ లోని నాలుగు ఏరియాల ఓవర్ బర్డెన్ ఏజెన్సీలకు సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి ఆదేశం

హైదరాబాద్ నవంబర్ 14, జన తెలంగాణ

సింగరేణి మొత్తం మీద అత్యధిక బొగ్గును ఉత్పత్తి చేస్తున్న కొత్తగూడెం రీజియన్ (కొత్తగూడెం ఏరియా, సత్తుపల్లి ఏరియా, ఇల్లందు ఏరియా, మణుగూరు ఏరియా) లో లక్ష్యాలకు తగిన విధంగా ఓవర్ బర్డెన్ తొలగించాలని, దీనికి అనుగుణంగా ఏజెన్సీలవారు తగిన సంఖ్యలో యంత్రాలను, మానవ వనరులను సమకూర్చుకోవాలని సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి ఆదేశించారు.

శనివారం ఉదయం హైదరాబాద్ సింగరేణి భవన్ లో ఆయన కొత్తగూడెం రీజియన్ లోని పలు ఓపెన్ కాస్ట్ గనుల బొగ్గు ఉత్పత్తి, అందుకు అనుగుణంగా సాగుతున్న ఓవర్ బర్డెన్ తొలగింపు, బొగ్గు రవాణా, తదితర అంశాలపై ఆయా ఏరియాల జీఎంలు, ఓబీ తొలగింపు ఏజెన్సీల ప్రతినిధులతో సుదీర్ఘంగా సమీక్షించారు. ఎల్ నినో పరిస్థితుల నేపథ్యంలో సింగరేణి సంస్థ ప్రతీ రోజు తెలంగాణ జెన్ కో థర్మల్ విద్యుత్ కేంద్రాలకు 75 వేల టన్నుల బొగ్గును సరఫరా చేయాల్సి ఉంటుందని, అదే సమయంలో సింగరేణితో ఇంధన సరఫరా ఒప్పందం ఉన్న విద్యుత్ కేంద్రాల అవసరాలకు బొగ్గును రవాణా చేయాల్సి ఉంటుందన్నారు. ఇందుకు అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి సాధించాలంటే ఓవర్ బర్డెన్ తొలగింపు నిర్దేశిత లక్ష్యాల మేర జరగాలని స్పష్టం చేశారు.

ప్రతీ రోజు నిర్దేశించిన లక్ష్యం మేరకు ఓవర్ బర్డెన్ తొలగిస్తేనే దాని కింద ఉన్న బొగ్గును ఉత్పత్తి చేసే అవకాశం ఉందని తెలిపారు. బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల సాధన కోసం అన్ని



ఏరియాలు కలిపి రోజుకు 14.15 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ లక్ష్యాలను సాధించాలని, వీటిలో కొత్తగూడెం రీజియన్ కు సంబంధించిన నాలుగు ఏరియాలు రోజుకు 5.5 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ ను ప్రతీ రోజు తొలగించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఓబీ లక్ష్యాల సాధనకు గల ఇబ్బందులు ఏమన్నా ఉంటే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించుకోవాలని సూచించారు. ఓవర్ బర్డెన్ తొలగింపులలో అలసత్వం చూపే ఏజెన్సీల పట్ల యాజమాన్యం ఉదాసీనంగా ఉండబోదని స్పష్టం చేశారు.

కొత్తగూడెం రీజియన్ లోని నాలుగు ఏరియాల గనులలో సాగుతున్న బొగ్గు ఉత్పత్తి, ఓవర్ బర్డెన్ తొలగింపు, బొగ్గు రవాణా, తదితర అంశాల పైన అధికారులు వివరించగా ప్రతీ అంశాన్ని ఛైర్మన్ కూలంకషంగా చర్చించి ఆదేశాలు జారీ చేశారు.

కొత్తగూడెం ఏరియా నుంచి రోజుకు 8 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 0.55 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగింపు జరగాలని స్పష్టం చేశారు.

సత్తుపల్లి ఏరియాలో రోజుకు 50 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి జరగాలని, ఇందుకోసం రోజుకు 2.4 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలన్నారు.

మణుగూరు ఏరియాలో రోజుకు 40 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి జరగాలని, ఈ లక్ష్యాల సాధన కోసం రోజుకు 2.25 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ ను తొలగించేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలన్నారు.

ఇల్లందు ఏరియాలో రోజుకు 5 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలని, 10 వేల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలని స్పష్టం చేశారు. భద్రతతో కూడిన బొగ్గు ఉత్పత్తి, నాణ్యతతో కూడిన బొగ్గు రవాణాకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు.

వచ్చే కొద్ది నెలల్లో కాంట్రాక్టు కాలపరిమితి ముగియనున్న గనులకు సంబంధించిన అంశాలపై కూలంకషంగా చర్చించారు. ఆయా గనుల కోసం కొత్త కాంట్రాక్టు ప్రతిపాదనలను త్వరితగతిన రూపొందించి, అవసరమైన అనుమతులు పొందాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ సమీక్షలో ఛైర్మన్ తో పాటు సంస్థ డైరెక్టర్లు ఎల్.వి సూర్యనారాయణ, కె. వెంకటేశ్వర్లు, గౌతమ్ పోట్రు, తిరుమల రావు, ఈడీ (కోల్ మూవ్ మెంట్) బి. వెంకన్న, జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్ మరియు మార్కెటింగ్) టి. శ్రీనివాస్, జీఎం (సీపీపీ) దేవేందర్, కొత్తగూడెం ఏరియా జీఎం వెంకట రమణ, మణుగూరు ఏరియా జీఎం దుర్గం రాంచందర్, సత్తుపల్లి ఏరియా జీఎం వెంకటాచారి, ఇల్లందు ఏరియా జీఎం శ్రీ వీసం కృష్ణయ్య, కార్పొరేట్ జనరల్ మేనేజర్లు సంబంధిత గనుల అధికారులు, ఓవర్ బర్డెన్ కాంట్రాక్టర్ లు పాల్గొన్నారు.

రెండు చెరువులను కాపాడిన హైడ్రా ఫెన్సింగ్ వేసి ఆక్రమణలకు చెక్



హైదరాబాద్, నవంబర్ 14: జన తెలంగాణ

చెరువుల ఆక్రమణలపై స్థానికుల నుంచి ఫిర్యాదులు వచ్చిన వెంటనే హైడ్రా స్పందిస్తోంది. ఇప్పటికే పలు చెరువులకు ఫెన్సింగ్ వేసిన హైడ్రా శనివారం మరో రెండు చెరువులకు రక్షణ కల్పించింది. మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా దుండిగల్ మండలం, దొమ్మరపోచంపల్లి విలేజ్‌లో 3.11 గొల్లవాని కుంటను హైడ్రా కాపాడింది. ఈ చెరువులో మట్టి పోసి కబ్జా చేసేందుకు ప్రయత్నించగా.. చెరువు చుట్టూ ఫెన్సింగ్ వేసింది. చెరువు భూమిగా పేర్కొంటూ హైడ్రా బోర్డులు ఏర్పాటు చేసింది. ఇదే జిల్లాలోని కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం, దేవేందర్‌నగర్ ప్రాంతాల్లో ఉన్న చింతల చెరువు భూములు ఆక్రమణలకు గురి కాకుండా హైడ్రా కాపాడింది. మొత్తం 27 ఎకరాల చెరువుండగా.. సర్వే నంబర్ 329లో గతంలో ఆక్రమణలను కూల్చినప్పటికీ మళ్లీ అక్రమ నిర్మాణాలు చేపట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు హైడ్రాకు ఫిర్యాదులు అందాయి. కొందరు వ్యక్తులు చెరువు భూమిలో తాత్కలిక షెడ్డులు వేసి ఆక్రమణలకు పాల్పడినట్టు ఫిర్యాదులు వచ్చాయి. ఈ ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి చెరువుకు చెందిన 9 ఎకరాల భూమిని కాపాడుతూ హైడ్రా ఫెన్సింగ్ వేసింది. చెరువు భూమిగా పేర్కొంటూ హైడ్రా బోర్డులను ఏర్పాటు చేసింది.

రూ.15వేల జీతం.. కానీ, రూ.350 కోట్ల లావాదేవీలు!



బళ్లారి: కర్ణాటకలోని బళ్లారిలో భారీ మోసం వెలుగు చూసింది. ఓ సాధారణ ఉద్యోగి పేరుమీద ఏకంగా రూ.350 కోట్ల వ్యాపార లావాదేవీలు జరగడం కలకలం రేపింది. నకిలీ పత్రాలు సృష్టించి, అతడి గుర్తింపు పత్రాలతో బ్యాంకు ఖాతా తెరిచిన మోసగాళ్లు, భారీ మొత్తంలో ఆర్థిక లావాదేవీలు నిర్వహించినట్లు తెలిసింది.

విషయం తెలిసి తీవ్ర ఆందోళనకు గురైన బాధిత యువకుడు పోలీసులను ఆశ్రయించాడు.

బళ్లారి నగరానికి చెందిన రోషన్ జమీల్ అనే యువకుడు స్థానికంగా ఓ కార్ల షోరూమ్‌లో ఉద్యోగి. నెల జీతం రూ.15 వేలు మాత్రమే. తండ్రి ఓ గోదాములో కూలీ. అయితే, రోషన్ ఆధార్, పాన్, బ్యాంకు ఖాతా వివరాలు, విద్యుత్ బిల్లు తదితర వ్యక్తిగత పత్రాలను కొందరు మోసగాళ్లు దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. నకిలీ పత్రాలు సృష్టించి 'రోషన్ ఎంటర్‌ప్రైజెస్' పేరుతో ఓ ప్లాస్టిక్ వ్యాపార సంస్థను ఏర్పాటు చేసిన నిందితులు.. భారీ మొత్తంలో లావాదేవీలు నిర్వహించారు. గతేడాది మే నుంచి అక్టోబర్ వరకు రూ.350 కోట్ల మేర లావాదేవీలు నిర్వహించినట్లు సమాచారం.

శబరిమల ప్రసాదం.. ఇక పోస్టులో పంపించుకోవచ్చు!

అయితే, ఇటీవల ఖాతా మూసివేయడంతో అప్రమత్తమైన జీఎస్టీ అధికారులు నోటీసులు ఇచ్చేందుకు రోషన్ ఇంటికి వెళ్లి విచారించగా.. అసలు విషయం వెలుగు చూసింది. దీనిపై పూర్తి వివరాలు తెలియజేయాలని జీఎస్టీ అధికారులను యువకుడు సంప్రదించినప్పటికీ సరైన స్పందన రాలేదు. దీంతో తల్లిదండ్రులతో కలిసి సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

ఈ స్థాయిలో వ్యాపారం జరుగుతున్న విషయం తనకు తెలియదని పేర్కొన్నాడు. మొబైల్ నంబర్, ఈ–మెయిల్ సైతం తనవి కాదని చెప్పాడు. తన వ్యక్తిగత గుర్తింపు పత్రాలను దుర్వినియోగం చేసి భారీ మోసానికి పాల్పడినట్లు తెలుస్తోందని, మోసగాళ్లపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశాడు. దర్యాప్తు మొదలుపెట్టిన బళ్లారి పోలీసులు.. ఆధారాలను సేకరించే పనిలో నిమగ్నమైనట్లు తెలిసింది.

నాడు రాహుల్ హామీ... గిగ్ వర్కర్ల సంక్షేమానికి దేశంలోనే ప్రత్యేక చట్టం

గిగ్ కార్మికులకు రూ.5 లక్షల జీవిత బీమా.. ఆరోగ్యశ్రీ కింద రూ.10 లక్షల ఆరోగ్య బీమా
ప్రత్యేక బోర్డు ఏర్పాటు.. గుర్తింపు కార్డులు, ప్రత్యేక నంబర్లతో కార్మికులకు గుర్తింపు
రాహుల్ గాంధీ చేతుల మీదుగా చట్టం అమలుకు శ్రీకారం
నిఖిల్ డే తదితరుల సహకారంతో చట్టం రూపకల్పన
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్: నవంబర్ 14 జ న తెలంగాణ



నాటి నుంచి నేటి వరకు దేశ ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంలో గాంధీ కుటుంబానికి ప్రత్యేక గుర్తింపు ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గిగ్ వర్కర్ల సంక్షేమం, భద్రత కోసం భారత ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణలోకి తీసుకొచ్చిందని వెల్లడించారు. భారత్ జోడో యాత్ర సందర్భంగా కార్మికులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రత్యేక గిగ్ వర్కర్ల చట్టాన్ని తీసుకొచ్చామని తెలిపారు. నవంబర్ 14న మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా రాహుల్ గాంధీ చేతుల మీదుగా ఈ చట్టం అమలుకు శ్రీకారం చుట్టడం ఆనందంగా ఉందన్నారు. హైదరాబాద్ లో జయభేరి గ్రౌండ్ లో జరిగిన గిగ్ వర్కర్స్ సభలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఇతర మంత్రులు, ప్రజాప్రతినిధుల సభలో సీఎం ప్రసంగించారు. 2023లో కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు సుమారు 4 వేల కిలోమీటర్ల మేర రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర దేశ రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు పొందిందని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. మండుటెండలు, మంచుకొండలను లెక్కచేయకుండా గ్రామాలు, గూడేలు, తండాలు, మారుమూల ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రజలతో మమేకమయ్యారని గుర్తు చేశారు. ఈ యాత్రలో కేవలం రాజకీయ అంశాలకే పరిమితం కాకుండా పేదలు, కార్మికులు, సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెలుసుకున్నారని చెప్పారు. వారి కష్టాలను వింటూ, వారి హక్కుల కోసం గొంతుకగా నిలిచారని వివరించారు. భారత్ జోడో యాత్రలో భాగంగా ఆనాడు హైదరాబాద్‌కు వచ్చినప్పుడు గిగ్ వర్కర్లు రాహుల్ గాంధీని కలిసి తమ సమస్యలను వివరించారని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. రోజంతా కష్టపడుతున్నప్పటికీ వారికి సరైన ఆదాయ భద్రత లేదని, ప్రమాదాలు జరిగినప్పుడు కుటుంబాలకు అండగా నిలిచే వ్యవస్థ లేదని, తమ హక్కులకు చట్టబద్ధమైన గుర్తింపు కావాలని కోరారని తెలిపారు. వారి సమస్యలను శ్రద్ధగా విన్న రాహుల్ గాంధీ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గిగ్ వర్కర్ల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకొస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఆ రోజు ఇచ్చిన హామీని ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం నెరవేర్చిందని స్పష్టం చేశారు.

రూ.5 లక్షల జీవిత బీమా.., రూ.10 లక్షల ఆరోగ్య బీమా

గిగ్ వర్కర్లు ఎదుర్కొంటున్న ఆర్థిక, ఆరోగ్యపరమైన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి గిగ్ వర్కర్‌కు రూ.5 లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పించామని, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ.10 లక్షల వరకు ఆరోగ్య బీమా అందించే ఏర్పాటు చేశామని వివరించారు. ప్రమాదాలు, అనారోగ్య సమస్యల సమయంలో కార్మికులతోపాటు వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ఈ చర్యల ప్రధాన ఉద్దేశమన్నారు. గిగ్ వర్కర్ల కోసం ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేసి, వారికి గుర్తింపు కార్డులు, ప్రత్యేక గుర్తింపు నంబర్లు అందించే విధానాన్ని తీసుకొచ్చామని చెప్పారు. ఇప్పటివరకు అసంఘటిత రంగంలో పనిచేస్తూ అనేక సమస్యలు ఎదుర్కొంటున్న కార్మికులకు ఈ చట్టం ద్వారా ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. వారి హక్కులు, సంక్షేమం, ఆదాయ భద్రతకు అవసరమైన వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందన్నారు. గిగ్ వర్కర్లకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని తమ ప్రభుత్వం ఒక బాధ్యతగా తీసుకుందని రేవంత్‌రెడ్డి వివరించార. గాంధీ కుటుంబం మాట ఇస్తే దానిని నిలబెట్టుకుంటుందని, ఆ కుటుంబ వారసుడిగా రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని ఆయన సమక్షంలోనే అమలు చేయడం సంతోషంగా ఉందన్నారు. గిగ్ వర్కర్ల సమస్యలను గుర్తించి, వారి హక్కుల కోసం ప్రత్యేక చట్టం తీసుకురావడానికి ఆయన అందించిన ప్రోత్సాహం మరువలేనిదని చెప్పారు. ఈ చట్టం రూపకల్పన, అమలు ప్రక్రియలో నిఖిల్ డే తదితరులు ఎంతో సహకారం అందించారని ముఖ్యమంత్రి తెలిపారు. ఎలాంటి స్వార్థ ప్రయోజనాలు ఆశించకుండా వారు అందించిన సహకారం అభినందనీయమన్నారు. గిగ్ వర్కర్లకు చట్టబద్ధమైన రక్షణ కల్పించడంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. గిగ్ వర్కర్లకు ఇచ్చిన హామీని నెరవేర్చిన ప్రభుత్వం.. ఇకపై కూడా వారి సంక్షేమానికి కట్టుబడి ఉంటుందని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ చట్టం ద్వారా కార్మికులకు అందాల్సిన ప్రయోజనాలు క్షేత్రస్థాయిలో అందేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. గిగ్ వర్కర్ల తరఫున రాహుల్ గాంధీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

కల్తీ కల్లు తయారీ, విక్రయాలపై మల్కాజిగిరి ఎక్సైజ్ శాఖ విస్తృత దాడులు -- 25 కిలోల క్లోరల్ హైడ్రేట్ స్వాధీనం, ఐదుగురు అరెస్ట్





హైదరాబాద్ నవంబర్ 14 జన తెలంగాణ

మల్కాజిగిరి జిల్లాలో కల్తీ కల్లు తయారీ, విక్రయాలు మరియు నిషేధిత రసాయన పదార్థమైన క్లోరల్ హైడ్రేట్ (జష్ట్రశ్రీశీఝీశ్రీ ఎఎఎతీఝ్వ) అక్రమ సరఫరాపై జిల్లా ఎక్సైజ్ శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, విస్తృతంగా తనిఖీలు మరియు దాడులు నిర్వహిస్తోంది.

ఈ క్రమంలో, 13.11.2026న మల్కాజిగిరి ణుఖీ బృందం, ూనూ మల్కాజిగిరితో కలిసి మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని ుజూ ఈస్ట్ ఆనంద్‌బాగ్‌ను తనిఖీ చేసింది. ఈ తనిఖీల్లో కల్లులో క్లోరల్ హైడ్రేట్ (జఎ) కలిపినట్లు గుర్తించడంతో, పంచనామా సమక్షంలో నమూనాలు సేకరించి, మొత్తం 163 లీటర్ల కల్తీ కల్లును ధ్వంసం చేశారు. ఈ కేసులో ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు.

అనంతరం, ణుఖీ బృందం ూనూ నాచారంతో కలిసి నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని ుజూ అశోక్ నగర్‌లో తనిఖీలు నిర్వహించింది. అక్కడ కూడా కల్లులో క్లోరల్ హైడ్రేట్ కలిపినట్లు గుర్తించి, పంచనామా సమక్షంలో నమూనాలు సేకరించారు. మొత్తం 101 లీటర్ల కల్తీ కల్లును ధ్వంసం చేయడంతో పాటు, ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. ఈ కేసులో మరో వ్యక్తి పరారీలో ఉన్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు చేపట్టారు.

అదేవిధంగా, కల్తీ కల్లులో ఉపయోగిస్తున్న క్లోరల్ హైడ్రేట్ సరఫరా మూలాలను గుర్తించే దర్యాప్తులో భాగంగా, సరఫరాదారుడైన సిద్ధగోని రంగయ్యను యాదాద్రి భువనగిరి జిల్లాలోని పిలాయిపల్లి గ్రామంలో అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి సుమారు 25 కిలోల క్లోరల్ హైడ్రేట్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ అక్రమ రసాయన సరఫరా వెనుక ఉన్న ఇతర వ్యక్తులు, నెట్‌వర్క్ మరియు సరఫరా మార్గాలపై దర్యాప్తు కొనసాగుతోంది.

ఈ మూడు ప్రత్యేక చర్యల్లో మొత్తం ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసి, 25 కిలోల క్లోరల్ హైడ్రేట్‌ను స్వాధీనం చేసుకోవడంతో పాటు, 264 లీటర్ల కల్తీ కల్లును ధ్వంసం చేశారు.

క్లోరల్ హైడ్రేట్ వంటి నిషేధిత రసాయన పదార్థాలను కల్లులో కలపడం ప్రజల ఆరోగ్యానికి తీవ్ర హానికరం. ఇటువంటి కల్తీ కల్లును సేవించడం వల్ల తీవ్రమైన అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. ప్రజల ప్రాణాలు, ఆరోగ్యంతో చెలగాటమాడే ఇటువంటి అక్రమ కార్యకలాపాలను ఎక్సైజ్ శాఖ ఏమాత్రం సహించదు.

జిల్లాలో కల్తీ కల్లు తయారీ, విక్రయాలు మరియు నిషేధిత రసాయనాల అక్రమ సరఫరాపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తూ, బాధ్యులందరిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎక్సైజ్ శాఖ హెచ్చరిస్తోంది. ఈ తరహా అక్రమ కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం ప్రజలకు తెలిసినట్లయితే వెంటనే సమీప ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని కోరుతోంది. ప్రజల సహకారంతో జిల్లాలో కల్తీ కల్లు మరియు నిషేధిత రసాయనాల అక్రమ వినియోగాన్ని అరికట్టేందుకు ఎక్సైజ్ శాఖ నిరంతరం కృషి చేస్తుంది.

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రెండో రోజు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం -- 76 వార్డుల్లో విస్తృతంగా పారిశుధ్య పనులు



సైబరాబాద్ నవంబర్ 14 జన తెలంగాణ

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేపట్టిన ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా, రెండో రోజు లి"పారిశుధ్య సేవలు అందని మరియు నిర్లక్ష్యానికి గురైన ప్రాంతాల పరిశుభ్రత"లి అనే అంశంపై 14.11.2026 (శనివారం) నాడు అన్ని జోన్ల పరిధిలోని మొత్తం 76 వార్డుల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా మొత్తం లి179 చెత్త పేరుకుపోయే ప్రాంతాలను (+ఖతీఝస్త్రవ ఎబశ్రీఅవఝీఎశ్రీవ ూశీఅఱ్ం -- +ఎూం)లి పూర్తిగా శుభ్రం చేశారు. అలాగే 147.5 రోడ్డు మార్గాలు / ప్రాంతాల్లో పారిశుధ్య పనులు చేపట్టారు. 64 ఖాళీ స్థలాల్లో చెత్తను తొలగించి శుభ్రపరిచే పనులు నిర్వహించారు.

ఈ పారిశుధ్య కార్యక్రమంలో మొత్తం 161 వాహన ట్రిప్పుల ద్వారా సుమారు 197.88 మెట్రిక్ టన్నుల చెత్తను సేకరించి తరలించారు. అదనంగా, నిరుపయోగంగా వదిలివేయబడిన వాహనాలకు సంబంధించి 64 నోటీసులు జారీ చేశారు.

ముఖ్యంగా పారశుధ్య సేవలు సక్రమంగా అందని, పరిమితంగా అందుతున్న మరియు నిర్లక్ష్యానికి గురైన ప్రాంతాలతో పాటు కొత్తగా అభివృద్ధి చెందుతున్న కాలనీలు, విస్తరించిన లేఅవుట్లపై ప్రత్యేక దృష్టి సారించారు. ఆయా ప్రాంతాల్లో పారిశుధ్య లోపాలను గుర్తించి పరిష్కరించడంతో పాటు, నిరంతర పారిశుధ్య సేవలు అందేలా చర్యలు చేపట్టారు.

సైబరాబాద్ పరిధిలోని అన్ని వార్డుల్లో సమగ్ర పారిశుధ్య నిర్వహణను మెరుగుపరచడం, చెత్త పేరుకుపోయే ప్రాంతాలను పూర్తిగా నిర్మూలించడం, ప్రజలకు పరిశుభ్రమైన మరియు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించడం ఈ ప్రత్యేక కార్యక్రమం ప్రధాన లక్ష్యం.

క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ, పారిశుధ్య సిబ్బంది సమన్వయంతో కూడిన కృషి మరియు స్థానిక ప్రజల భాగస్వామ్యంతో సైబరాబాద్‌ను పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దేందుకు జవీజ కట్టుబడి ఉంది.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
ఆదివారం నవంబర్ 15, 2026

విషయం: 10 రోజుల ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం -- రోజువారీ కార్యాచరణ ప్రణాళిక -- సమర్పణ.

సైబరాబాద్ నవంబర్ 14 జన తెలంగాణ

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పారిశుధ్యం, పరిశుభ్రత మరియు ప్రజారోగ్యాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో కమిషనర్ గారి ఆదేశాల మేరకు 10 రోజుల ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించబడుతోంది.

ఈ కార్యక్రమంలో భాగంగా నార్సింగి సర్కిల్ -- 45 పరిధిలో క్రింది తేదీల వారీగా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టబడతాయి.

1వ రోజు -- 13.11.2026 (శుక్రవారం)

కార్యక్రమం: పేరుకుపోయిన చెత్త, జి.వి.పి.లు మరియు ఖాళీ స్థలాల శుభ్రత

1. సర్కిల్ పరిధిలో పేరుకుపోయిన చెత్త కుప్పలు మరియు దీర్ఘకాలంగా చెత్త పేరుకుపోతున్న ప్రాంతాలను గుర్తించి పూర్తిగా తొలగించాలి.
2. చెత్త పేరుకుపోయిన ఖాళీ స్థలాలను గుర్తించి శుభ్రం చేయించాలి.
3. ఖాళీ స్థలాల యజమానులు పరిశుభ్రత పాటించకపోతే వారిపై నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలి.
4. సేకరించిన చెత్తను సరైన వాహనాల ద్వారా తరలించి శాస్త్రీయ పద్ధతిలో పారవేయాలి.
5. బహిరంగ ప్రదేశాల్లో నిరుపయోగంగా వదిలివేసిన వాహనాలను గుర్తించాలి.
6. అటువంటి వాహనాల యజమానులకు 3 రోజుల గడువుతో నోటీసులు జారీ చేసి, నిర్ణీత గడువులోగా వాహనాలను తొలగించేలా చర్యలు తీసుకోవాలి.

2వ రోజు -- 14.11.2026 (శనివారం)

కార్యక్రమం: పారిశుధ్య సేవలు సక్రమంగా అందని మరియు నిర్లక్ష్యానికి గురైన ప్రాంతాల శుభ్రత

1. సర్కిల్ పరిధిలో ప్రతిరోజూ పారిశుధ్య కార్యక్రమాలు, రోడ్ల శుభ్రత, చెత్త సేకరణ సక్రమంగా జరగని ప్రాంతాలను గుర్తించాలి.
2. కొత్తగా ఏర్పడిన కాలనీలు, విస్తరించిన లేఅవుట్లు మరియు ఇళ్లు పలుచగా ఉన్న ప్రాంతాలను గుర్తించాలి.
3. ఆయా ప్రాంతాల్లో ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించాలి.
4. అవసరమైన పారిశుధ్య కార్మికులు మరియు చెత్త సేకరణ వాహనాలను ఏర్పాటు చేయాలి.
5. పారిశుధ్య సేవల్లో ఉన్న లోటుపాట్లను గుర్తించి, అన్ని ప్రాంతాలకు క్రమం తప్పకుండా సేవలు అందేలా చర్యలు తీసుకోవాలి.
6. ఆయా ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తను పూర్తిగా తొలగించి పరిశుభ్రంగా ఉంచాలి.

3వ రోజు -- 16.11.2026 (సోమవారం)

కార్యక్రమం: నిర్మాణ మరియు కూల్చివేత వ్యర్థాల తొలగింపు (జడణ ఔర్వ)

1. రోడ్లు, ఫుట్‌పాత్‌లు, ఖాళీ స్థలాలు మరియు బహిరంగ ప్రదేశాల్లో అక్రమంగా పారవేసిన నిర్మాణ, కూల్చివేత వ్యర్థాలను గుర్తించాలి.
2. గుర్తించిన ప్రాంతాల్లో పేరుకుపోయిన నిర్మాణ వ్యర్థాలను తొలగించాలి.
3. నిర్మాణ వ్యర్థాలను నిర్ణీత ప్రదేశాలకు తరలించి, ప్రాసెసింగ్ కేంద్రాలకు పంపించాలి.



4. అక్రమంగా నిర్మాణ వ్యర్థాలను పారవేస్తున్న వ్యక్తులు మరియు యజమానులను గుర్తించాలి.
5. నిబంధనల ప్రకారం బాధ్యులపై జరిమానాలు మరియు ఇతర అవసరమైన చర్యలు తీసుకోవాలి.

4వ రోజు -- 17.11.2026 (మంగళవారం)

కార్యక్రమం: పోస్టర్లు లేని పరిశుభ్రమైన సైబరాబాద్ (గ్రాశీర్‌వతీ-ఖీతీవవ జఎఎవఝీఝుఎ)

1. ప్రభుత్వ ఆస్తులు, గోడలు, విద్యుత్ స్తంభాలు ఇతర బహిరంగ ప్రదేశాల్లో అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన పోస్టర్లు, వాల్ రైటింగ్స్‌ను తొలగించాలి.
2. విద్యుత్ స్తంభాలు, ప్రహరీ గోడలు, భవనాల ముఖభాగాలు, గేట్లు మరియు ఇతర నిర్మాణాలపై ఉన్న పోస్టర్లు, ప్రకటనలను పూర్తిగా తొలగించాలి.
3. ఎక్కడా అనధికార పోస్టర్లు ప్రకటనలు కనిపించకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలి.
4. ఇప్పటికే నోటీసులు జారీ చేసినప్పటికీ తొలగించకుండా వదిలేసిన నిరుపయోగ వాహనాలను తొలగించాలి.

5వ రోజు -- 18.11.2026 (బుధవారం)

కార్యక్రమం: బహిరంగ ప్రదేశాల ప్రత్యేక పారిశుధ్యం

1. ప్రధాన రహదారులు, ఫుట్‌పాత్‌లు, కూడళ్లు, బస్‌స్టాప్‌లు ఇతర బహిరంగ ప్రదేశాల్లో ప్రత్యేక శుభ్రత కార్యక్రమం నిర్వహించాలి.
2. రోడ్లపై పేరుకుపోయిన చెత్త, దుమ్ము, నిర్మాణ వ్యర్థాలు ఇతర వ్యర్థాలను తొలగించాలి.
3. ప్రజలు ఎక్కువగా వినియోగించే బహిరంగ ప్రదేశాలపై ప్రత్యేక దృష్టి సారించాలి.
4. అన్ని ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలి.

6వ రోజు -- 19.11.2026 (గురువారం)

కార్యక్రమం: రోడ్డు మధ్య డివైడర్లు మరియు పార్కుల శుభ్రత

1. ప్రధాన రహదారుల మధ్యలో ఉన్న డివైడర్లు మరియు రోడ్డు మార్జిన్లను పూర్తిగా శుభ్రం చేయాలి.
2. డివైడర్లలో పేరుకుపోయిన చెత్త, పిచ్చి మొక్కలు మరియు అనవసరమైన వృక్షాలను తొలగించాలి.
3. పార్కులు, పార్కులలోని నడక మార్గాలు బహిరంగ ప్రదేశాలను శుభ్రం చేయాలి.
4. పార్కుల పరిసర ప్రాంతాల్లో కూడా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించాలి.
5. పార్కుల్లో పేరుకుపోయిన చెత్త గ్రీన్ వేస్ట్‌ను పూర్తిగా తొలగించాలి.
6. అన్ని పార్కులు చెత్త లేకుండా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి.

7వ రోజు -- 20.11.2026 (శుక్రవారం)

కార్యక్రమం: ప్రభుత్వ కార్యాలయాలు, క్రీడా సముదాయాలు కమ్యూనిటీ హాళ్ల శుభ్రత

1. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాల పరిసరాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించాలి.
2. క్రీడా సముదాయాలు మరియు ఆటస్థలాలను శుభ్రం చేయాలి.
3. కమ్యూనిటీ హాళ్లు మరియు వాటి పరిసర ప్రాంతాలను శుభ్రపరచాలి.
4. కార్యాలయాల ప్రాంగణాలు, మరుగుదొడ్లు, చుట్టుపక్కల ప్రాంతాలు మరియు కార్యాలయాలకు వెళ్లే మార్గాలను శుభ్రం చేయాలి.
5. పాత మరియు నిరుపయోగ వస్తువులను గుర్తించి నిబంధనల ప్రకారం తొలగించాలి.

8వ రోజు -- 21.11.2026 (శనివారం)

కార్యక్రమం: ఫ్లైఓవర్లు, వంతెనలు ట్రాన్స్‌ఫార్మర్ల పరిసరాల శుభ్రత

1. సర్కిల్ పరిధిలోని అన్ని ఫ్లైఓవర్లు మరియు వంతెనలను ప్రత్యేకంగా శుభ్రం చేయాలి.
2. అండర్‌పాస్‌లు వాటి పరిసర ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించాలి.
3. చెత్త, నిర్మాణ వ్యర్థాలు, పిచ్చి మొక్కలు ఇతర వ్యర్థాలను పూర్తిగా తొలగించాలి.
4. సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల పరిసరాలను శుభ్రం చేయించాలి.
5. సేకరించిన వ్యర్థాలను సరైన పద్ధతిలో తరలించి పారవేయాలి.

9వ రోజు -- 23.11.2026 (సోమవారం)

కార్యక్రమం: చెరువులు, నీటి వనరులు బేబీ పాండ్ల శుభ్రత

1. సర్కిల్ పరిధిలోని అన్ని చెరువులు, నీటి వనరులు మరియు బేబీ పాండ్లను గుర్తించాలి.
2. గుర్తించిన అన్ని ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలి.
3. చెరువుల్లో తేలియాడుతున్న చెత్త, పేరుకుపోయిన వ్యర్థాలు మరియు పిచ్చి మొక్కలను తొలగించాలి.
4. చెరువుల చుట్టుపక్కల ప్రాంతాలు, వాకింగ్ ట్రాక్‌లు మరియు చెరువులకు వెళ్లే మార్గాలను శుభ్రం చేయాలి.
5. చెరువులు నీటి వనరుల పరిసరాల్లో చెత్త పేరుకుపోయే ప్రాంతాలను గుర్తించి తొలగించాలి.
6. సేకరించిన చెత్తను సరైన వాహనాల ద్వారా తరలించి పారవేయాలి.

10వ రోజు -- 24.11.2026 (మంగళవారం)

కార్యక్రమం: మార్కెట్లు, వాణిజ్య వీధులు షాపింగ్ ప్రాంతాల శుభ్రత

1. అన్ని మార్కెట్లు, వాణిజ్య వీధులు, షాపింగ్ కాంప్లెక్స్‌లు వ్యాపార సంస్థల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించాలి.
2. దుకాణాలు వ్యాపార సంస్థల పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తను పూర్తిగా తొలగించాలి.
3. అన్ని వ్యాపార సంస్థల నుంచి ఇంటింటి తరహాలో క్రమం తప్పకుండా చెత్త సేకరణ జరిగేలా చూడాలి.
4. అన్ని అర్హత కలిగిన వ్యాపార సంస్థల్లో నో బిన్ -- నో ట్రేడ్ కార్యక్రమాన్ని అమలు చేయాలి.
5. ప్రతి దుకాణంలో తడి చెత్త మరియు పొడి చెత్త కోసం వేర్వేరు చెత్త బుట్టలు ఏర్పాటు చేయించేలా చర్యలు తీసుకోవాలి.
6. చెత్తను ఉత్పత్తి అయిన ప్రదేశంలోనే వేరు చేసే విధానంపై వ్యాపారులు మరియు దుకాణ యజమానులకు అవగాహన కల్పించాలి.
7. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తున్న మరియు చెత్త నిర్వహణ నిబంధనలు ఉల్లంఘిస్తున్న వ్యాపార సంస్థలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి.
8. మార్కెట్ ప్రవేశ ద్వారాలు, ఫుట్‌పాత్‌లు, పార్కింగ్ ప్రాంతాలు మరియు పరిసర రహదారుల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించాలి.

సాధారణ సూచనలు

1. పై కార్యక్రమాలను ప్రతి రోజు నిర్ణయించిన తేదీల ప్రకారం తప్పనిసరిగా అమలు చేయాలి.
2. డిప్యూటీ కమిషనర్లు ఈ 10 రోజుల ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని వ్యక్తిగతంగా పర్యవేక్షించాలి.
3. గుర్తించిన అన్ని కార్యక్రమాలను నిర్ణీత 10 రోజుల గడువులో పూర్తి చేయాలి.
4. ప్రతి కార్యక్రమానికి సంబంధించిన పనులు పూర్తయిన తర్వాత ఫోటోలు పూర్తి వివరాలతో నివేదిక సిద్ధం చేయాలి.
5. ఈ కార్యక్రమాలకు సంబంధించిన అన్ని సూచనలను ప్రాధాన్యతా క్రమంలో అమలు చేయాలి.

సమర్పించడమైనది.

డిప్యూటీ కమిషనర్ గారి పరిశీలన తగిన ఆదేశాల నిమిత్తం సమర్పించడమైనది.

ఎమ్మెల్సీలకు ఘనంగా సన్మానం

హైదరాబాదు నవంబర్ 14 జన తెలంగాణ

- తెలంగాణలో గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ఎన్నికైన ముగ్గురు శాసన మండలి సభ్యుల పదవీకాలం ముగిసిన సందర్భంగా శనివారం అసెంబ్లీ కౌన్సిల్ బిల్డింగ్స్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి తెలంగాణ శాసనసభ స్పీకర్, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి హాజరయ్యారు.
- శాసన మండలి సభ్యులు గోరేటి వెంకన్న బస్వరాజ్ సారయ్య బొగ్గారపు దయానంద్ గార్లను తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూధనాచారి ఘనంగా సన్మానించారు. ముగ్గురు గౌరవ సభ్యుల సేవలను స్పీకర్ ప్రసాద్ కుమార్ కొనియాడారు.
- ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారు మాట్లాడుతూ... ఈ రోజు ఇది వీడ్కోలు చెప్పే సమావేశం కాదు. ఒక జ్ఞాపకాల సమావేశం. కృతజ్ఞత చెప్పే సమావేశం. పదవి అనేది శాశ్వతం కాదు. కానీ సేవ అనేది మాత్రం శాశ్వతం. ముగ్గురి పదవీకాలం ముగిసినా, మీరు చేసిన సేవలు ఎప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటాయి. ఇన్నాళ్లు సభలో ముగ్గురు మాట్లాడిన ప్రతి మాట ప్రజల గొంతుకగా మారింది. లేవనెత్తిన ప్రతి అంశం ప్రజల సమస్యకు పరిష్కారంగా మారింది.
- శాసనమండలి అంటే కేవలం చట్టాలు చేసే సభ కాదు. అది ఆలోచనలను పదును పెట్టే సభ. అనుభవాన్ని పంచుకునే



సభ. పెద్దల మాట వినే సభ.బి ఈ రోజు వారు ఈ సభ నుండి వీడ్కోలు తీసుకుంటున్నారు. కానీ బిఈ సభ నుండి వారి బంధం తెగిపోదు. మీరు ఎక్కడ ఉన్నా మీ అనుభవం తెలంగాణకు అవసరం. మీ సూచనలు ప్రజలకు అవసరం.
- రాజకీయాల్లో ఫుల్ స్టాప్ అనేది ఉండదు. ప్రజా సేవలో విరామం అనేది ఉండదు. పదవీకాలం ముగియడం అంటే సేవ ముగియడం కాదు. శాసనమండలి అనేది ఒక ఓపెన్ యూనివర్సిటీ లాంటిది. జ్ఞానం కంటే అనుభవానికి ఎక్కువ శక్తి ఉంటుంది. రాబోయే తరాలకు మీరు స్ఫూర్తిగా నిలవాలి. మీ అనుభవాలను యువతకు పంచాలి.బి మీరు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, మరిన్ని బాధ్యతలు చేపట్టాలని, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని, మీ భవిష్యత్ జీవితం మరింత ఉన్నతంగా సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చెప్పారు.
- తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ...బి ఎమ్మెల్సీలుగా గోరేటి వెంకన్న, బస్వరాజ్ సారయ్య, దయానంద్ గార్లు గొప్పగా పని చేశారు. ఎమ్మెల్సీలుగా శాసన మండలిలో ప్రజా సమస్యలపై ప్రశ్నించారు. వీరు ముగ్గురు కేవలం ఎమ్మెల్సీలుగా మాత్రమే రిటైర్ అయ్యారు, ప్రజా సేవ కార్యక్రమాల్లో రిటైర్ కాలేదు. వారందరూ ఆరోగ్యంగా ఉండి ఇంకా గొప్ప స్థాయిలోకి వెళ్లాలని కోరుతున్నాం.
- గవర్నర్ కోటాలో ఎన్నికైన ఈ ముగ్గురు కూడా వివిధ రంగాల్లో ఉన్నతమైన సేవలు అందించారు. గోరేటి వెంకన్న ప్రజా గాయకుడిగా గొప్పగా పని చేశారు. దయానంద్ ప్రభుత్వ ఉద్యోగిగా పని చేసి, రిటైర్ అయిన తరువాత ప్రజా సేవ కార్యక్రమాల్లో పని చేశారు. ఇక బస్వరాజ్ సారయ్య పొలిటికల్ నాయకునిగా కౌన్సిలర్ స్థాయి నుండి ఎమ్మెల్యేగా, మంత్రిగా, ఎమ్మెల్సీగా ఉన్నతంగా పని చేశారు.
- పట్నం మహేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ...బి పదవీ విరమణ చేసిన గోరేటి వెంకన్న, దయానంద్, బస్వరాజ్ సారయ్య గార్లు శాసన మండలిలో ఎంతో గౌరవంగా, హుందాగా వ్యవహరించారు. సభకు, ప్రభుత్వానికి విలువైన సలహాలు, సూచనలు చేశారు. భావి తరాల సభ్యులకు మార్గదర్శకులుగా ఉన్నారు.
- ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బాల్మూరి వెంకట్ , ఎమ్మెల్సీలు వాణీ దేవి , కోటిరెడ్డి అంజిరెడ్డి దేశపతి శ్రీనివాస్ , ఏవియన్ రెడ్డి భాను ప్రసాద్ రావు శాసన మండలి సెక్రటరీ డా. నరసింహాచార్యులు శాసన సభ సెక్రటరీ ఆర్. తిరుపతి శాసన సభ, శాసన మండలి సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

గ్రావీ-ఖఖూఖవీ-ూా పథకం కింద 4 మెగావాట్ల సామర్థ్యంతో రెండు సోలార్ విద్యుత్ ప్లాంట్లు ప్రారంభం

మహబూబ్‌నగర్ జిల్లా, నవంబర్ 14 జన తెలంగాణ



పునరుత్పాదక ఇంధన వనరులను ప్రోత్సహించడం, సౌర విద్యుత్ ఉత్పత్తిని పెంపొందించడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి కిసాన్ ఊర్జా సురక్షా ఏవం ఉత్థాన్ మహాభియాన్ (గ్రావీ-ఖఖూఖవీ-ూా) పథకం కింద మహబూబ్‌నగర్ జిల్లాలో మరో కీలక ముందడుగు పడింది.

మిడ్జిల్ మండలంలోని 33/11 కేవీ డోనూర్ విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో ఒక్కొక్కటి 2 మెగావాట్ల సామర్థ్యం కలిగిన రెండు సోలార్ విద్యుత్ ప్లాంట్లు, మొత్తం 4 మెగావాట్ల సామర్థ్యంతో 13.11.2026న విజయవంతంగా ప్రారంభించబడి, 11 కేవీ విద్యుత్ లైన్/బస్‌కు అనుసంధానం (సింక్రనైజేషన్) చేయబడ్డాయి.

ఈ రెండు సోలార్ విద్యుత్ ప్లాంట్లను శ్రీ తిరుపతి రెడ్డి మాధిరెడ్డి (గ్రూూ నంబర్: 146/2025-26), శ్రీ ఎం. వెంకట్ రెడ్డి (గ్రూూ నంబర్: 145/2025-26) ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా నిర్వహించిన సింక్రనైజేషన్ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ ఎస్ఈ (ఆపరేషన్స్), జడ్చర్ల డీఈ (ఆపరేషన్స్), మహబూబ్‌నగర్ డీఈ (టెక్నికల్), ఏడీఈ (సివిల్), డీఈ (ఎండపీ), టీఆర్ఈ (మహబూబ్‌నగర్), ఏడీఈ (ఆపరేషన్స్/జడ్చర్ల), ఏడీఈ (ఎండపీ/జడ్చర్ల), ఏఈ (హెచ్‌టీ మీటర్స్/జడ్చర్ల), ఏఈ (ఆపరేషన్స్/మిడ్జిల్) తదితర అధికారులు, సంబంధిత సిబ్బంది, సోలార్ ఎస్‌పీజీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ రెండు ప్లాంట్ల అనుసంధానంతో స్థానికంగా సౌర విద్యుత్ ఉత్పత్తికి మరింత ప్రోత్సాహం లభించనుంది. రైతుల భాగస్వామ్యంతో పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిని పెంపొందించడంతో పాటు, స్వచ్ఛమైన ఇంధన వినియోగం దిశగా గ్రావీ-ఖఖూఖవీ-ూా పథకం కీలక పాత్ర పోషిస్తోంది.

సౌర విద్యుత్ ఉత్పత్తి, పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధికి సంస్థ నిరంతరం కృషి చేస్తోంది.

సోలార్ విద్యుత్ కార్యక్రమాల పురోగతిపై జిల్లా మేనేజర్లు, వెండర్లతో ు+=జుణజూ ఎండీ వీడియో కాన్ఫరెన్స్

హైదరాబాద్, నవంబర్ 14, జన తెలంగాణ

తెలంగాణ పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ (ు+=జుణ-జూ) మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ జితేష్ వి. పాటిల్, ఈూా గారు ఈరోజు సంస్థ జిల్లా మేనేజర్లు, మరియు సోలార్ ప్రాజెక్టుల వెండర్లతో వీడియో కాన్ఫరెన్స్ (ఎజ) నిర్వహించారు.

ఈ సమావేశంలో సోలార్ విద్యుత్ కార్యక్రమాల పురోగతి, మోడల్ సోలార్ గ్రామాల అభివృద్ధి, రూఫ్‌టాప్ సోలార్ ఇన్‌స్టాలేషన్లు, నెట్ మీటర్ల కేటాయింపు, ఏర్పాటు, పోర్టల్ సింక్రనైజేషన్, విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు (గ్రూూ) సంబంధిత సమస్యలు, రైతులు మరియు ప్రాజెక్టు డెవలపర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు.

ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ, సోలార్ ప్రాజెక్టుల అమలులో ఎదురవుతున్న పెండింగ్ సమస్యలను గుర్తించి, సంబంధిత విభాగాల అధికారులతో సమన్వయం చేసుకుంటూ వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. నెట్ మీటర్ల కేటాయింపు, ఏర్పాటు మరియు పోర్టల్ సింక్రనైజేషన్ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని, రైతులు, వెండర్లు మరియు ప్రాజెక్టు డెవలపర్లకు



ఎదురవుతున్న సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలని ఆదేశించారు.

అలాగే, నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో సాధించేలా ప్రతి జిల్లా స్థాయిలో సోలార్ కార్యక్రమాల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రాజెక్టుల అమలును వేగవంతం చేయాలని జిల్లా మేనేజర్లకు, జవఅఎశీతీ'ం కు సూచించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ు+=జుణజూ జనరల్ మేనేజర్ ప్రసాద్ గారితో పాటు సంస్థకు చెందిన ఇతర అధికారులు, జిల్లా మేనేజర్లు సోలార్ వెండర్లు పాల్గొన్నారు.

గిగ్ వర్కర్లకు సామాజిక భద్రత, సంక్షేమ భరోసా కల్పించడం అభినందనీయం!

హైదరాబాద్ నవంబర్ 14 జన తెలంగాణ



హైదరాబాద్‌లోని మాదాపూర్, హైటెక్ సిటీలో జయభేరి గ్రౌండ్స్‌లో నిర్వహించిన తెలంగాణ గిగ్ వర్కర్ల సామాజిక భద్రత, సంక్షేమ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ,ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారితో కలిసి టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ పాల్గొన్నారు.

గిగ్ వర్కర్ల శ్రమకు గుర్తింపు, వారి కుటుంబాలకు భద్రత, వారి భవిష్యత్తుకు భరోసా కల్పించే దిశగా ఈ పథకం ఒక కీలక ముందడుగు. కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తీసుకుంటున్న ఈ నిర్ణయం అభినందనీయం.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

ఘనంగా భారత్ తొలి ప్రధాని పండిట్ నెహ్రూ చాచాజీ జయంతి వేడుకలు

•నెహ్రూకు పిల్లలన్నా, గులాబీలన్నా అమితమైన ప్రేమ



ఎల్లారెడ్డిపేట మండలంలో శనివారం 14 నవంబర్ సందర్భంగా భారత్ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చాచాజీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి, ఎల్లారెడ్డిపేట పాత బస్టాండ్ లోని జవహర్లాల్ నెహ్రూ విగ్రహానికి ఏఎం సి చైర్మన్ మేడిపల్లి దేవానందం, వైస్ చైర్మన్ నందికిషన్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య పట్టణ అధ్యక్షులు చెన్ని బాబులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ మేడిపల్లి దేవానందం సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు దొమ్మటి నరసయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి బాల్రెడ్డిలు మాట్లాడుతూ నెహ్రూకు పిల్లలన్నా, గులాబీలన్నా అమితమైన ప్రేమ అన్నారు, చిల్డ్రన్స్ డే స్పెషల్ అలీనోద్యమానికి ఆద్యుడు.. సోషలిజానికి జైకొట్టిన భారత తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ... బ్రిటిష్ పాలనలో దోపిడీకి గురైన దేశ ఆర్థిక వ్యవస్థను పంచవర్ష ప్రణాళికలు చేపట్టి ఆర్థికాభివృద్ధికి ఎంతగానో ఆయన పాటుపడ్డారు. ఇక, నెహ్రూకి బాలల అంటే ఎంతో ఇష్టం. అందుకే ఆయన పుట్టిన రోజును బాలల దినోత్సవంగా జరుపుకుంటాం. ప్రపంచ వ్యాప్తంగా నవంబరు 20న చిల్డ్రన్స్ డే జరిపితే.. అంతకు 6 రోజుల ముందే భారత్లో ఈ వేడుక వస్తుంది. నెహ్రూ భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ

చిల్డ్రన్స్ డేగా చాచా నెహ్రూ జన్మదినం నవంబరు 20 ప్రపంచ బాలల దినోత్సవం ఏటా నవంబర్ 14న బాలల దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా అత్యంత సంతోషంగా ఓ వేడుకలా జరుపుకుంటాం. స్వాతంత్ర భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ పుట్టిన రోజునే బాలల దినోత్సవం గా నిర్వహిస్తున్నారు. ఆయన జన్మదినాన్ని 'చిల్డ్రన్స్ డే'గా నిర్వహించుకోవడానికి బలమైన కారణం ఉందన్నారు,భారతదేశ తొలి ప్రధాన మంత్రి జవహర్లాల్ నెహ్రూ. అత్యధిక కాలం ప్రధానిగా సేవలు అందించారన్నారు,

బ్రిటిష్ వలసవాదుల దోపిడీకి గురైన భారతావని నేడు ఆర్థికంగా పరిపుష్టి సాధించిందంటే అందులో నెహ్రూ దార్శనికత, ముందుచూపు కారణం. ప్రధానిగా ఆయన అనుసరించిన విధానాలు దేశం ఆర్థికంగా బలపడటానికి పునాదులు వేశాయన్నారు, 1889 నవంబర్ 14న అలహాబాద్లో జన్మించిన నెహ్రూ భారత జాతీయోద్యమంలో ప్రముఖ పాత్ర పోషించారు. నెహ్రూకు పిల్లలన్నా, గులాబీలన్నా అమితమైన ప్రేమ. నెహ్రూ ఎక్కడికెళ్లినా.. పిల్లలను వెతికి మరీ ఆప్యాయంగా పలకరించేవారు. వారికి కానుకలను ఇచ్చి ఉత్సాహపరిచేవారు. స్వాతంత్ర పోరాటంలో భాగంగా జైల్లో ఉన్నప్పుడు తన కుమార్తె ఇందిరకు అనేక ఉత్తరాలు రాసేవారు. నెహ్రూ నింపిన స్ఫూర్తి, ధైర్యంతో ఇందిర 'ఉక్కు మహిళ'గా రూపొందారు. ప్రధానిగా పలు సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకొని దేశాన్ని ముందుకు నడిపారు. తన కుమార్తె ఇందిరకు నెహ్రూ రాసిన ఉత్తరాలు నేటి తరానికి పాఠాలయ్యాయన్నారు ఆయన చెప్పిన ఆ మంచి మాటలు మనం ఎప్పటికీ ఆచరించదగినవే అన్నారు .

పిల్లలకు కూడా పండిట్ నెహ్రూ అంటే వల్లమానిన ప్రేమ. ఆయన్ని ముద్దుగా 'చాచా నెహ్రూ', 'చాచాజీ' అని పిలుచే వారన్నారు,

1964లో నెహ్రూ మరణించిన తర్వాత ఆయన పుట్టిన రోజును 'బాలల దినోత్సవం'గా నిర్వహించాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది. నాటి నుంచి నవంబర్ 14ను 'చిల్డ్రన్స్ డే'గా జరుపుకొంటున్నాం.

స్వాతంత్ర్యానికి ముందు బాలల దినోత్సవాన్ని నవంబర్ 20న అన్ని దేశాలతోపాటు నిర్వహించుకునేవాళ్లం. నవంబరు 20న చిల్డ్రన్స్ డే నిర్వహించాలని ఐక్యరాజ్య సమితిలోని సభ్యదేశాలు తీర్మానించాయి. 1964 వరకు భారత్ కూడా దీనినే అనుసరించినా నెహ్రూ మరణం తర్వాత నుంచి నవంబర్ 14న చిల్డ్రన్స్ డే జరుపుకుంటున్నామన్నారు,

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి ఏఎంసీ మాజీ వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి బాల్ రెడ్డి, ఏం సి డైరెక్టర్లు దండు శ్రీనివాస్ అంతేర్పుల గోపాల్ , నాయకులు గుర్రాల రాజిరెడ్డి వంగ శ్రీకాంత్ రెడ్డి బాలరాజ్ రమేష్ గౌడ్ బాలరాజు, మద్దుల శ్రీపాల్ రెడ్డి బందారపు మల్లారెడ్డి, గఫర్ బాయ్ వడ్నాల వెంకటేష్ కదిరే కి న్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు

మానవతా దృక్పథం లేకుండా వ్యవహరిస్తున్న హైడ్రా అధికారులు..

తక్షణమే చర్యలు తీసుకోవాలని కమిషనర్ రంగనాథ్ కు విజ్ఞప్తి



కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని కైతలాపూర్లో శనివారం నాడు ఉదాసీన్ మఠం సమీపంలో ఉన్న శ్మశానవాటికలో సమాధులను హైడ్రా అధికారులు కూల్చివేసిన ప్రాంతాన్ని పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హైడ్రా అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హైడ్రా అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ, కనీస మానవతా దృక్పథం లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వ ప్రతినిధుల మాదిరిగా పనిచేస్తున్నారని విమర్శించారు. సమాధులను కూల్చివేసే అధికారం హైడ్రా అధికారులకు ఎవరిచ్చారని ప్రశ్నించారు. ఇలాంటి చర్యలు చేపట్టే ముందు స్థానిక పరిస్థితులను, ప్రజల మనోభావాలను పరిగణనలోకి తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు.

ఈ ఘటనపై వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ ని ఎమ్మెల్యే కోరారు.

ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కోసం ఉదాసీన్ మఠం ప్రతినిధులను సంప్రదించగా తాత్కాలికంగా మౌలిక సదుపాయాలు కోసం ఏర్పాట్లు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగడాల బాబూరావు, పార్టీ నాయకులు సంతోష్, యాదయ్య, వీరేశం, శారద, మంజుల, భాగ్యం మరియు కార్యకర్తలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రూకు నివాళులు



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్లభాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వల్లభాపూర్లో జాతీయ బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బద్దం సుదర్శన్ రెడ్డి పండిట్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.విద్యార్థులకు ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. నెహ్రూ దేశ తొలి ప్రధానమంత్రిగా పంచవర్ష ప్రణాళికలు, భారీ నీటిపారుదల ప్రాజెక్టులు, ఉక్కు పరిశ్రమలు, విద్యా, పరిశోధనా సంస్థల స్థాపన ద్వారా దేశ అభివృద్ధికి విశేష కృషి చేశారని తెలిపారు.అలీన ఉద్యమం, పంచశీల సూత్రాల ద్వారా ప్రపంచ శాంతికి కృషి చేసిన శాంతిదూతగా పేరుగాంచారని పేర్కొన్నారు.నెహ్రూ దేశభక్తి, దార్శనికత నేటి తరానికి ఆదర్శమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినులు పద్మలత, శోభారాణి, రమాదేవి, కల్యాణి, అఖిల తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప మాల ధరించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

•చండూరు ఆలయంలో 100 మందికి పైగా అయ్యప్ప దీక్షాపరులతో కలిసి ప్రత్యేక పూజలు



మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అయ్యప్ప మాల ధరించి భక్తిశ్రద్ధలతో చండూరు ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అయ్యప్ప స్వామి దీక్షలో భాగంగా మాల ధరించిన ఎమ్మెల్యే స్వామివారి సన్నిధిలో నియమ నిష్ఠలతో పూజలు నిర్వహించి ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా చండూరు ఆలయానికి 100 మందికి పైగా అయ్యప్ప దీక్షాపరులు తరలివచ్చారు.అయ్యప్ప స్వామి దీక్షలో ఉన్న భక్తులతో కలిసి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తి వాతావరణం నెలకొంది. అయ్యప్ప స్వాముల శరణుఘోషతో ఆలయ పరిసరాలు మార్మోగాయి.

అయ్యప్ప దీక్ష అనేది భక్తి నియమ నిష్ఠలు ఆధ్యాత్మికతకు ప్రతీకగా భావిస్తారు.ఈ నేపథ్యంలో

ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అయ్యప్ప మాల ధరించి దీక్షాపరులతో కలిసి పూజల్లో పాల్గొనడం ప్రత్యేకతను సంతరించుకుంది. స్వామివారి సన్నిధిలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తూ అయ్యప్ప స్వామి ఆశీస్సులు కోరుకున్నారు.

చండూరు ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో 100 మందికి పైగా అయ్యప్ప దీక్షాపరులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. దీక్షాపరులంతా భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ప్రార్థించారు. ఆలయంలో నిర్వహించిన పూజలు అయ్యప్ప స్వాముల శరణుఘోషతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రతి కుటుంబంలో ఆయురారోగ్యాలు ఆనందం శాంతి నెలకొనాలని ఆకాంక్షించినట్లు తెలిపారు. ప్రజలందరికీ స్వామివారి అనుగ్రహం ఉండాలని కోరుకున్నారు.

అయ్యప్ప మాల ధరించిన ఎమ్మెల్యేను చూసేందుకు పలువురు భక్తులు ఆసక్తి చూపారు.దీక్షాపరులతో కలిసి ఆయన పూజా కార్యక్రమాల్లో పాల్గొని ఆధ్యాత్మిక భావనను పంచుకున్నారు.ఈ సందర్భంగా భక్తులు అయ్యప్ప స్వామిని స్మరించుకుంటూ శరణుఘోష చేశారు.

చండూరు ఆలయంలో జరిగిన ఈ కార్యక్రమం భక్తి ఆధ్యాత్మికతతో కొనసాగింది.100 మందికి పైగా అయ్యప్ప దీక్షాపరులు ఒకే చోట చేరి స్వామివారిని దర్శించుకోవడంతో ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకమైన ఆధ్యాత్మిక వాతావరణం కనిపించింది.భక్తులు స్వామివారి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

అయ్యప్ప దీక్షలో భాగంగా మాల ధరించి స్వామివారి సేవలో పాల్గొన్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి దీక్షాపరులు భక్తులు శుభాకాంక్షలు తెలిపారు భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమం చండూరులో ఆధ్యాత్మిక వేడుకగా నిలిచింది

కార్తీక మాసం సందర్భంగా శ్రీ పశుపతినాథుడికి ప్రత్యేక రుద్రాభిషేకం



•స్వామివారి అనుగ్రహంతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి -- హింగే భాస్కర్



కార్తీక మాసాన్ని పురస్కరించుకొని వల్లభాపురంలోని శ్రీ పశుపతినాథ్ దేవస్థానంలో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఆలయ అర్చకులు శివశ్రీ సదానిరంజన్ సిద్ధాంతి నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృత సహిత ప్రత్యేక రుద్రాభిషేకం, వివిధ అభిషేకాలు, అర్చనలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో రైతు రక్షణ సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీక మాసంలో శివుడికి పంచామృత సహిత రుద్రాభిషేకం నిర్వహించుకోవడం ఎంతో విశేషమైనదని, ఇది భక్తులకు లభించిన అదృష్టమని పేర్కొన్నారు. శ్రీ పశుపతినాథ స్వామివారి అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.

ప్రస్తుత కాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులకు పాడిపంటలు బాగా పండాలని, రైతన్నల కుటుంబాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శివశ్రీ సదానిరంజన్ సిద్ధాంతి, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బాలలే దేశ భవిష్యత్తుకు పునాది..

వారి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

•బాలల దినోత్సవం సందర్భంగా జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మేకల వెంకటేష్ యాదవ్ శుభాకాంక్షలు



బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మేకల వెంకటేష్ యాదవ్ దేశంలోని బాలబాలికలు విద్యార్థులు వారి తల్లిదండ్రులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

బాలలే రేపటి సమాజానికి దిశానిర్దేశకులు

భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ పిల్లలపై ఎంతో ప్రేమ ఆప్యాయత చూపేవారని పిల్లలే దేశ భవిష్యత్తుకు బలమైన పునాది అని నమ్మేవారని మేకల వెంకటేష్ యాదవ్ పేర్కొన్నారు.నేటి బాలలే రేపటి సమాజాన్ని దేశాన్ని ముందుకు నడిపించే బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదుగుతారని అన్నారు.

ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య ఆరోగ్యం అందాలి

ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం పోషకాహారం సురక్షితమైన వాతావరణం అందేలా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ప్రజాప్రతినిధులు ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేయాలని మేకల వెంకటేష్ యాదవ్ అన్నారు. పిల్లల భవిష్యత్తుకు అవసరమైన అన్ని అవకాశాలను కల్పించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

బాలల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలి

ప్రతి చిన్నారిలో ప్రత్యేకమైన ప్రతిభ దాగి ఉంటుందని, వారి ఆసక్తి అభిరుచులను గుర్తించి ప్రోత్సహిస్తే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని తెలిపారు.విద్యతో పాటు క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలు సృజనాత్మక రంగాల్లోనూ పిల్లలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.

బాలల హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత

చిన్నారులపై ఎలాంటి వివక్ష లేకుండా అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని మేకల వెంకటేష్ యాదవ్ కోరారు.బాలల హక్కులను పరిరక్షిస్తూ వారి చదువు మధ్యలో ఆగిపోకుండా చూడాలని అన్నారు.బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని బాల్య వివాహాలను అరికట్టేందుకు సమాజం చైతన్యవంతం కావాలని సూచించారు.

గ్రామీణ విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు కూడా పట్టణ ప్రాంతాలకు సమానంగా మెరుగైన విద్యా అవకాశాలు సౌకర్యాలు అందేలా కృషి చేయాలని మేకల వెంకటేష్ యాదవ్ అన్నారు.పాఠశాలల్లో మౌలిక వసతులు తాగునీరు పరిశుభ్రత విద్యా సౌకర్యాలు మెరుగుపడితే విద్యార్థులు మరింత ఉత్సాహంగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగగలరని పేర్కొన్నారు.

ప్రతి చిన్నారి చిరునవ్వు దేశ ప్రగతికి సంకేతం

ప్రతి చిన్నారి చిరునవ్వు దేశ ప్రగతికి సంకేతం. వారి కలలకు రెక్కలు తొడిగి భవిష్యత్తుకు బలమైన బాట వేయడం మనందరి బాధ్యత.పిల్లలకు మంచి విద్య ఆరోగ్యం భద్రతతో పాటు సమాన అవకాశాలు కల్పించినప్పుడే బలమైన సమాజాన్ని నిర్మించగలం అని మేకల వెంకటేష్ యాదవ్ అన్నారు.

బాలల దినోత్సవం సందర్భంగా ప్రతి చిన్నారి ఆనందంగా ఆరోగ్యంగా ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మేకల వెంకటేష్ యాదవ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు

ప్రముఖ వైద్యుల పేర్లతో నకిలీ క్లినిక్ల నిర్వహణ

•అర్హత లేకుండానే వైద్యం.. అనుమతులు లేకుండా చికిత్సలు



హనుమకొండలో నకిలీ వైద్యుల దందా వెలుగులోకి వచ్చింది. రెడ్డి కాలనీ, రాయపుర, ఇందిరానగర్ ప్రాంతాల్లో నవంబర్ 12న తెలంగాణ వైద్య మండలి అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో పలు క్లినిక్లలో అర్హత లేని వ్యక్తులు వైద్యం చేస్తున్నట్లు గుర్తించారు.ఇందిరానగర్లోని శ్రీలక్ష్మి క్లినిక్లో ప్రముఖ వైద్యుల పేర్లు, వైద్య మండలి నమోదు సంఖ్యలతో బోర్డులు ఏర్పాటు చేసి, అర్హత లేని వ్యక్తులతో చికిత్సలు అందిస్తున్నట్లు గుర్తించారు.సరైన అనుమతులు లేకుండానే పడకలు ఏర్పాటు చేసినట్లు వెల్లడైంది.అలాగే ప్రణతి క్లినిక్లో వైద్యురాలి అనుమతి గడువు ముగిసినా, ఔషధశాస్త్రం చదివిన వ్యక్తి వైద్యుడిగా చెలామణి అవుతూ చికిత్సలు అందిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. సిద్ధార్థ క్లినిక్తో పాటు మరికొన్ని కేంద్రాల్లోనూ తనిఖీలు చేపట్టారు.అనుమతులు లేకుండా స్టెరాయిడ్లు, నొప్పి నివారణ మందులు, సూక్ష్మజీవుల నిరోధక మందుల ఇంజెక్షన్లను అధిక మోతాదులో ఇస్తున్నట్లు అధికారులు గుర్తించారు. క్లినిక్ల బోర్డులపై పేర్లు ఉన్న వైద్యులు డాక్టర్ కె. సుష్మిత, డాక్టర్ బి. మోహన కృష్ణ, డాక్టర్ ఎన్. అవినాష్లకు వివరణ కోరుతూ నోటీసులు జారీ చేయనున్నట్లు తెలంగాణ వైద్య మండలి తెలిపింది. బాధ్యత నిర్ధారణ అనంతరం చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది.అర్హత లేని వ్యక్తుల వద్ద వైద్యం చేయించుకోవద్దని ప్రజలకు అధికారులు సూచించారు.నకిలీ వైద్యులు, అనధికారిక వైద్య కేంద్రాలపై ఫిర్యాదులను 91543 82727 వాట్సాప్ నంబర్కు పంపించాలని కోరారు. ఈ తనిఖీల్లో తెలంగాణ వైద్య మండలి, భారత వైద్య సంఘం అధికారులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి.



కల్వకుర్తి నియోజకవర్గం, కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామానికి చెందిన మైనార్టీ నాయకుడు ఎండి. అమీనొద్దిన్ గారు అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఈ విషయాన్ని బిఆర్ఎస్ పార్టీ గ్రామ నాయకుల ద్వారా తెలుసున్న తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి 5000 రూపాయలు వెంటనే మృతుడి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడం జరిగింది. అధైర్య పడొద్దు అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మైబు యాదవ్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు మల్లయ్య, రమేష్, అనిల్ జంగయ్య, శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
ఆదివారం నవంబర్ 15, 2026

600 కెఎల్ డి ఇథనాల్ పరిశ్రమ ప్రజాభిప్రాయ సేకరణను నిలిపివేయాలి...

- కృష్ణా నదికి రిజర్వ్ ఫారెస్ట్‌కు ముప్పు...
- 29 గ్రామాల ప్రజల ఆరోగ్యంపై ఆందోళన..
- ఇథనాల్ కంపెనికి అనుమతులు ఇవ్వొద్దంటూ ఉన్నతాధికారులకు స్థానికులు రామావత్ వినోద్ కుమార్,సామాజిక కార్యకర్త నక్క శ్రీనివాస్,ధీరావత్ శ్రీను నాయక్ ఫిర్యాదు.



మండల పరిధిలోని వీర్లపాలెం గ్రామ పరిధిలో సోహం ఆగ్రో ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారు ఈ నెల 20 తేదిన ఏర్పాటు చేయదలచిన 600 కెఎల్ డి ఇథనాల్ డిస్టిలరీ పరిశ్రమతో పాటు 15 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్‌పై స్థానిక ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.ఇట్టి పరిశ్రమ ఏర్పాటుతో పరిసర గ్రామాల ప్రజల ఆరోగ్యం,వ్యవసాయం,భూగర్భ జలాలు,కృష్ణా నది మరియు అటవీ ప్రాంతానికి ముప్పు ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంటూ స్థానికుడు రామావత్ వినోద్ కుమార్,తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు ధీరవత్ శ్రీనునాయక్ సామాజిక కార్యకర్త నక్క శ్రీనివాస్ ఉన్నతాధికారులకు అత్యవసర ఫిర్యాదు చేశారు,ఈ నెల 20-11-2026న నిర్వహించనున్న పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణను తక్షణమే రద్దు చేయాలని లేదా నిలిపివేయాలని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ చెన్నై,కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ,తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి,జిల్లా కలెక్టర్ నల్లగొండ తదితర అధికారులను కోరారు,కంపెనీ సమర్పించిన వివరాల ప్రకారం వీర్లపాలెం గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 111,112,113,212,213,214,215,218,219, 220,221,222,223,224,225,253లలో మొత్తం 108.82 ఎకరాల విస్తీర్ణంలో ఈ పరిశ్రమ ఏర్పాటు ప్రతిపాదించారని

ఫిర్యాదులో పేర్కొన్నారు,పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణకు సంబంధించి గ్రామపంచాయతీ నోటీసు బోర్డులో 30 రోజుల ముందస్తు సమాచారం పత్రికా ప్రకటనలు అందుబాటులో ఉంచలేదని 10 కిలోమీటర్ల పరిధిలోని గ్రామాల ప్రజలకు తగిన సమాచారం అందించలేదని ఫిర్యాదుదారులు ఆరోపించారు,పూర్తి స్థాయి ఈఐఏ నివేదికను ప్రజలకు అందుబాటులో ఉంచడంలోనూ స్పష్టత లేదని పేర్కొన్నారు,రిజర్వ్ ఫారెస్ట్‌కు సమీపంలో పరిశ్రమ ఏర్పాటు ప్రమాదకరమని

కంపెనీ నివేదిక ప్రకారం ప్రతిపాదిత పరిశ్రమకు వీర్లపాలెం రిజర్వ్ ఫారెస్ట్ కేవలం 1.05 కిలోమీటర్ల దూరంలో ఉందని అటవీ ప్రాంతంలోని జీవవైవిధ్యంపై పరిశ్రమ కాలుష్యం ప్రభావం చూపే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు,కృష్ణా నది నీటిని పరిశ్రమకు మళ్లిస్తారా కృష్ణా నది పరిశ్రమకు సుమారు 3.5 కిలోమీటర్ల దూరంలో ఉందని రోజుకు 2,800 కిలోలీటర్ల నీటిని వినియోగించనున్నట్లు కంపెనీ నివేదికలో పేర్కొన్నారని తెలిపారు,ఈ నీటి వినియోగం వల్ల పరిసర ప్రాంతాల రైతుల సాగునీటి అవసరాలు ప్రజల తాగునీటి అవసరాలపై ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు,తుంగపహాడ్,గోరి,గడిదెల వాగుల ద్వారా వ్యర్థాలు కృష్ణా నదిలో కలిసే ప్రమాదాన్ని కూడా అధికారులు పరిశీలించాలని కోరారు,బూడిద వ్యర్థాలతో పంటలకు నష్టం జరిగే ప్రమాదం వుందని పరిశ్రమలో రోజుకు వందల టన్నుల వరి పొట్టు లేదా బొగ్గు వినియోగం బూడిదతో పాటు ఇతర పారిశ్రామిక వ్యర్థాలు వెలువడే అవకాశం ఉందని కంపెనీ నివేదికలోని వివరాలను ప్రస్తావించారు,ఇప్పటికే ఈ ప్రాంతంలో భూగర్భ జలాలు ఉపరితల జలాల నాణ్యతపై నివేదికలో పేర్కొన్న అంశాలు ఆందోళన కలిగిస్తున్నాయని తెలిపారు,29 గ్రామాల ప్రజల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకోవాలని

ఈ పరిశ్రమ ప్రభావం సుమారు 29 గ్రామాలకు 1,27,893 మంది జనాభాకు సంబంధించిన వ్యవసాయం,తాగునీరు,ప్రజారోగ్యంపై పడే అవకాశం ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు,గ్రీన్ బెల్ట్ ఏర్పాటు స్థానిక యువతకు ఉపాధి,ప్రమాదాలు సంభవించినప్పుడు వైద్య సదుపాయాలు,వ్యర్థాల శుద్ధి విధానం వంటి కీలక అంశాలపై కంపెనీ స్పష్టమైన వివరాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు,

ప్రజల జీవించే హక్కు,పర్యావరణ పరిరక్షణ,రైతుల జీవనాధారాలను దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరపాలని ప్రజలకు పూర్తి సమాచారం అందించి చట్టబద్ధమైన విధానంలోనే ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించాలని కోరారు,విచారణ పూర్తయ్యే వరకు ప్రజాభిప్రాయ సేకరణను నిలిపివేయాలని పర్యావరణ నిబంధనలన్నీ పరిశీలించిన తర్వాతే పరిశ్రమకు అనుమతులపై నిర్ణయం తీసుకోవాలని వారు తమ ఫిర్యాదులో విజ్ఞప్తి చేశారు.

బాలల భవితకు బంగారు బాట వేయాలి : సర్పంచ్ అరిగెల అలివేలు.





నవంబర్ 14 బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలంలోని 23 గ్రామపంచాయతీల్లో ఎంపీడీవో సంకీర్త్ సూచనల మేరకు ప్రత్యేక గ్రామసభలు నిర్వహించారు. దీనిలో భాగంగా పినపాక మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం బాలబాలికల సమక్షంలో ప్రత్యేక గ్రామసభ ఏర్పాటు చేశారు. సర్పంచ్ అరిగెల అలివేలు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సుమారు 52 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాలల్లో , సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడారు. ఈ సందర్భంగా సర్పంచ్ అరిగెల అలివేలు మాట్లాడితూ భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ వేడుకలను నిర్వహిస్తారని,పిల్లలంటే నెహ్రూకు ఎంతో ఇష్టం. అందుకే చిన్నారులు ఆయనను ప్రేమగా 'చాచా నెహ్రూ' అని పిలిచేవారని తెలిపారు.బాలబాలికల్లో పోషకాహార లోపాలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పౌష్టికాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అదేవిధంగా బాలల హక్కులు, విద్యా ప్రాధాన్యత, బాల్య వివాహాల నివారణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన వంటి అంశాలపై వివరించారు. ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య, ఆరోగ్యకరమైన వాతావరణం, సమాన అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిపై ఉందని, బాల్యవివాహాలను అరికట్టడం ప్రతి చిన్నారికి విద్యను అందించడం ఈ కార్యక్రమ ప్రత్యేక ఉద్దేశమని పేర్కొన్నారు.గ్రామస్థాయిలో బాలల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. పిల్లలు తమ సమస్యలను స్వేచ్ఛగా తెలియజేసేలా గ్రామసభలు వేదికగా నిలవాలని, బాలల సంక్షేమానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బోడా తిరుపతయ్య, స్థానిక సెక్రటరీ టీ.సందీప్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డి, ఎస్సీ హాస్టల్ వార్డెన్ సతీష్, బీసీ హాస్టల్ వార్డెన్ అనుమోలు ప్రదీప్ రెడ్డి, గ్రామ పెద్దలు గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల చిరునవ్వే సమాజానికి నిజమైన సంపద.. వారి భవిష్యత్తు కోసం అందరం బాధ్యతగా పనిచేయాలి

- బాలల దినోత్సవం సందర్భంగా నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రవి శుభాకాంక్షలు



బాలల దినోత్సవం సందర్భంగా నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రవి మండలంలోని బాలబాలికలు విద్యార్థులు వారి తల్లిదండ్రులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారుల భవిష్యత్తే దేశ భవిష్యత్తు అని పిల్లల అభివృద్ధికి కుటుంబం పాఠశాల సమాజం సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

పిల్లలకు మంచి భవిష్యత్తు అందించడం మన బాధ్యత

బాల్యం ప్రతి ఒక్కరి జీవితంలో ఎంతో కీలకమైన దశ అని రవి పేర్కొన్నారు. ఈ దశలో పిల్లలకు సరైన విద్య మంచి సంస్కారం ఆరోగ్యకరమైన వాతావరణం భద్రత కల్పిస్తే వారు భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని అన్నారు.

చదువుతో పాటు ప్రతిభను వెలికితీయాలి

విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా క్రీడలు కళలు సాంస్కృతిక కార్యక్రమాలు విజ్ఞాన రంగాల్లో తమ ప్రతిభను ప్రదర్శించేలా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని సూచించారు.ప్రతి చిన్నారిలో ఏదో ఒక ప్రత్యేక ప్రతిభ ఉంటుందని దానిని గుర్తించి సరైన దిశలో నడిపించడం పెద్దల బాధ్యత అని తెలిపారు.

పేద గ్రామీణ విద్యార్థులకు అండగా నిలవాలి

గ్రామీణ ప్రాంతాల్లోని పేద కుటుంబాల పిల్లలకు మెరుగైన విద్య అందించేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని రవి కోరారు.ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ ఒక్క విద్యార్థి చదువుకు దూరం కాకుండా అవసరమైన సహాయం అందించాలన్నారు. పాఠశాలల్లో తాగునీరు మరుగుదొడ్లు పరిశుభ్రత తరగతి గదులు ఇతర మౌలిక వసతులు మెరుగుపడేలా కృషి చేయాలని పేర్కొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి

ప్రతి చిన్నారికి సమాన హక్కులు సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని రవి అన్నారు.బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించడంతో పాటు బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని కోరారు. పిల్లలపై ఎలాంటి వివక్షకు తావులేకుండా వారి హక్కులను కాపాడేందుకు అందరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకం

పిల్లల ఎదుగుదలలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత ముఖ్యమని రవి అన్నారు. పిల్లలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ వారి అభిప్రాయాలను తెలుసుకోవాలని చదువుతో పాటు నైతిక విలువలు క్రమశిక్షణ మానవతా భావం నేర్పించాలని సూచించారు. పిల్లల కలలను అర్థం చేసుకుని వాటిని సాకారం చేసుకునేందుకు ప్రోత్సహించాలని కోరారు.

ప్రతి చిన్నారి విజయం.. దేశ విజయమే

ప్రతి చిన్నారి విజయం దేశ విజయానికి బాట వేస్తుంది. పిల్లలకు మంచి విద్య ఆరోగ్యం భద్రతతో పాటు వారి కలలను సాకారం చేసుకునే స్వేచ్ఛ అవకాశాలు కల్పించినప్పుడే బలమైన సమాజాన్ని నిర్మించగలం. నేటి పిల్లలను మంచి పౌరులుగా తీర్చిదిద్దడం మనందరి బాధ్యత అని రవి అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా నాంపల్లి మండలంలోని ప్రతి చిన్నారి సంతోషంగా ఆరోగ్యంగా ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రవి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు.. ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు





హనుమకొండ జిల్లా

ఎల్కతుర్తి మండలం లోని సెయింట్ థామస్ ఆల్టిట్యూడ్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన ఈ వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల స్థానాల్లో నిలబడి తరగతి గదుల్లో పాఠాలు బోధించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు పాఠాలు చెప్పడంతో పాటు పాటలు పాడుతూ, వివిధ అంశాలపై ప్రసంగిస్తూ తమ ప్రతిభను చాటుకున్నారు.ఉపాధ్యాయుల బాధ్యతలు, విద్యాబోధనలో వారు ఎదుర్కొనే సవాళ్లను స్వయంగా తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పుష్కరి కార్తీక్ రావు మాట్లాడుతూ.. పిల్లలంటే నెహ్రూకు ఎంతో ఇష్టమని, నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్తు అని అన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించడం వల్ల వారిలో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుతమైన ఆలోచనా విధానం పెంపొందుతాయని తెలిపారు. చదువుతో పాటు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మర్రి అశోక్, వైస్ ప్రిన్సిపాల్ లింగ మొగిలి, వ్యాయామ ఉపాధ్యాయుడు కర్రె తిరుపతితో పాటు ఉపాధ్యాయులు సరిత, లావణ్య, సురేష్, ఆశా బేగం, లలిత, సుమలత, రమేష్, కవిత, కావ్య, స్వప్న, కృష్ణ, కళ్యాణి, రమ్య తదితరులు పాల్గొన్నారు.

యాసంగిలో వరి సాగు వద్దు.. ఆరుతడి పంటలే సాగు చేయాలి

రైతులకు వ్యవసాయ శాఖ అధికారి:రాజు కుమార్



హనుమకొండ జిల్లా

ఎల్కతుర్తి మండలంలోని రైతులందరూ రానున్న ఎల్‌నినో ప్రభావం, భూగర్భ జలాల తగ్గుదల, విద్యుత్ సరఫరా పరిమితుల దృష్ట్యా యాసంగిలో వరి సాగుకు బదులుగా ఆరుతడి పంటలు సాగు చేయాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు.నీటి కొరతతో వరి పంట మధ్యలో ఎండిపోతే ఎకరానికి సుమారు రూ.35 వేల వరకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని తెలిపారు.విత్తన డీలర్లు కూడా వరి విత్తనాలు విక్రయించరాదని సూచించినట్లు పేర్కొన్నారు.ఆరుతడి పంటలు సాగు చేయాలనుకునే రైతులు తమ క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. నమోదు చేసుకున్న రైతులకు సబ్సిడీపై విత్తనాలతో పాటు స్ప్రింక్లర్లు, బిందు సేద్య పరికరాలు అందించనున్నట్లు తెలిపారు.అలాగే 25 ఎకరాల విస్తీర్ణంలో సమిష్టిగా సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకునే రైతులకు సబ్సిడీపై ప్రభుత్వం అందించనుందని పేర్కొన్నారు. కూరగాయలు సాగు చేసే రైతులకు ఉద్యాన శాఖ ద్వారా స్ప్రింక్లర్లు, బిందు సేద్య పరికరాలు అందించనున్నట్లు తెలిపారు.ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, రైతులందరూ నవంబర్ 16వ తేదీ సోమవారం మధ్యాహ్నం 12 గంటలలోపు సమీప వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద పేర్లు నమోదు చేసుకోవాలని ఎల్కతుర్తి మండల వ్యవసాయ శాఖ అధికారులు కోరారు.

ఎక్సలెంట్ భాషా హైస్కూల్లో అంబరాన్నంటిన చిల్డ్రన్స్ డే వేడుకలు.



కరకగూడెం మండల కేంద్రంలోని ఎక్సలెంట్ భాషా హైస్కూల్లో బాలల దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. చిన్నారుల ఉత్సాహం, కేరింతలు, ఉపాధ్యాయుల సందేశాలతో పాఠశాల ప్రాంగణం అంతా సందడిగా మారింది. ఉదయం నుంచే పాఠశాలను రంగు రంగుల బెలూన్లు, పూలతో అందంగా అలంకరించారు. విద్యార్థులు కొత్త బట్టలు ధరించి ఎంతో సంతోషంగా వేడుకల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ యూసఫ్ షరీఫ్ మాట్లాడుతూ, "మీరు చిన్నవారని తక్కువ చేసి చూడొద్దు. మీ ఆలోచనల్లోనే పెద్ద మార్పుకు బీజం ఉంది. నెహ్రూ లా పిల్లలను ప్రేమించిన నాయకుడు లేడు. ఆయన స్ఫూర్తితో మీరు కూడా దేశం గర్వపడేలా ఎదగాలి. చదువులో ముందుండటమే కాదు, మానవత్వంలో కూడా ముందుండాలి" అని పిల్లలకు స్ఫూర్తినిచ్చారు.డైరెక్టర్ యాకుబ్ షరీఫ్ మాట్లాడుతూ పేద ప్రజల బిడ్డలకు మంచి విద్యను అందించాలనే ఉద్దేశంతోనే కరకగూడెంలో ఎక్సలెంట్ కిడ్స్ స్కూల్ తో మేము ప్రారంభించాం. మీ అందరి ఆదరణతో, తల్లిదండ్రుల నమ్మకంతో ఇప్పుడు ఆ స్కూల్ హైస్కూల్ గా అప్ గ్రేడ్ అయిందని తెలియజేస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉంది. చదువు అంటే బట్టీ పట్టడం కాదు, అర్థం చేసుకోవడం. మీకు నచ్చిన రంగంలో రాణించండి. క్రమశిక్షణతో ముందుకు సాగితే విజయం మీ వెంటే వస్తుంది" అని విద్యార్థులను ప్రోత్సహించారు.డైరెక్టర్లు ముక్కు వెంకట నర్సారెడ్డి, బండారు నరేంద్ర మాట్లాడుతూ, చదువుతో పాటు ఆటలు, క్రమశిక్షణ, మంచి అలవాట్లు విద్యార్థుల జీవితంలో చాలా ముఖ్యమని తెలిపారు.బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో రన్నింగ్ రేస్, కబడ్డీ, వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేసి యాజమాన్యం అభినందించింది. ఓడిన విద్యార్థుల్లో కూడా నిరుత్సాహం లేకుండా అందరికీ స్వీట్లు పంచి ఉత్సాహపరిచారు. చిన్నారులు తమ సాంస్కృతిక ప్రదర్శనలతో అందరినీ అలరించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అంకం సురేష్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. చివరగా విద్యార్థులందరికీ స్వీట్లు పంపిణీ చేయడంతో వేడుకలు ఘనంగా ముగిశాయి.

సర్పంచ్ పదవి ఆశిస్తున్న భారతి

పట్లవీడు గ్రామ పంచాయితీ సర్పంచ్ గా తనను ఎన్నుకోవాలని యర్రబాలెం గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు నలబోతుల రామకృష్ణ భార్య నలబోతుల భారతి ఆశిస్తున్నారు.



RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
ఆదివారం నవంబర్ 15, 2026



నిజం కాబోతున్న భయంకరమైన కల

మహిళా ప్రాధాన్య చిత్రాల్లో నటించి ప్రేక్షకుల్ని అలరించారు బాలీవుడ్ కథానాయిక కంగనా రనౌత్. ప్రస్తుతం ఆమె రవిబాబు దర్శకత్వంలో హారర్ చిత్రం 'స్కేరీ పిక్చర్'లో నటిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ సినిమా టైటిల్ రివీల్ వీడియోను రానా దగ్గుబాటి సామాజిక మధ్యమాల వేదికగా విడుదల చేశారు. "ఒక కొత్త భయంకరమైన కల నిజం కాబోతోంది" అనే వ్యాఖ్యతో ఈ చిత్ర కథా ప్రపంచాన్ని పరిచయం చేశారు. ఈ సినిమాని ఫ్లయింగ్ ఫ్రాగ్స్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత డి.సురేశ్ బాబు నిర్మిస్తున్నారు. ఈ చిత్రం వచ్చే ఏడాది థియేటర్లలో విడుదల కానుంది. ప్రస్తుతం కంగన 'క్వీన్ 2', 'సర్కిల్' తదితర సినిమాలతో సెట్స్‌పై బిజీగా ఉన్నారు.

చేయాల్సింది చాలా ఉంది.. ఎప్పుడూ మౌనిక పక్కనే ఉంటా: మంచు మనోజ్



తన భార్య మౌనిక వ్యాపార ప్రయాణంపై మంచు మనోజ్ ప్రశంసలు కురిపించారు. ఐదేళ్లుగా 'నమస్తే వరల్డ్' సంస్థ కోసం ఆమె చేసిన కృషి ఇప్పుడు మంచి ఫలితాలను ఇస్తోందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో ఈ స్టార్టప్ కంపెనీకి కీలక ఒప్పందం కుదరడంపై సంతోషం వ్యక్తం చేస్తూ సోషల్ మీడియా వేదికగా మనోజ్ పోస్ట్ పెట్టారు.

"మౌనికా.. నిన్ను చూస్తుంటే గర్వంగా ఉంది. ఐదేళ్లుగా పట్టుదలతో నువ్వు చేసిన కష్టమే మనల్ని ఈ స్థాయిలో నిలబెట్టింది. 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఏపీ ప్రభుత్వంతో ఎంఓయూ కుదుర్చుకున్నాం. తిరుపతిలో మన తొలి ఎంఓయూ కుదిరిన మూడు వారాల్లోనే ఈ ఘనత సాధించాం. మనల్ని ఇక్కడి వరకు తీసుకొచ్చిన ఘనత నీదే" అని మనోజ్ (మీఅఎఫ్తభ మీఅశీయ) ప్రశంసించారు. "ఆంధ్రప్రదేశ్‌లోని కళాకారులు, నేత కార్మికులు, చేనేత రంగంలోని మహిళలతో కలిసి పనిచేయాలనుకుంటున్నాం. వారి కళను, భారతదేశ కథలను బొమ్మలు, యానిమేషన్, సినిమాలు, ఏఐ, రోబోటిక్స్ ద్వారా పిల్లలకు చేరువ చేయాలనేది మా ఆలోచన" అని వివరించారు.

ఇక తన కష్టకాలంలో అండగా నిలిచిన అభిమానులకు మనోజ్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు చెప్పారు. తన భార్యకు ఎప్పుడూ అండగా నిలుస్తూ.. తన వంతు బాధ్యతను నిర్వర్తిస్తానని స్పష్టం చేశారు. "చేయాల్సింది చాలా ఉంది. మౌనిక పక్కన నిలబడి నా వంతు కృషి చేసే అవకాశం రావడం ఆనందంగా ఉంది" అని రాసుకొచ్చారు. ఇక వైజాగ్ వేదికగా జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో 'నమస్తే వరల్డ్' స్టార్టప్.. రాష్ట్రంలో రూ.36 కోట్ల పెట్టుబడితో పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు ఒప్పందం చేసుకున్న విషయం తెలిసిందే.

అద్భుతమైన కథ 'నవ్‌రూప్'



విభిన్నమైన కథాంశాలతో.. క్రైమ్ థ్రిల్లర్ సిరీస్‌లతో ఎప్పటికప్పుడూ ప్రేక్షకుల్ని అలరిస్తుంటుంది ప్రముఖ బాలీవుడ్ నిర్మాణ సంస్థ ధర్మాటిక్ ప్రొడక్షన్స్. ప్రస్తుతం మరో కొత్త ప్రాజెక్టును పట్టాలెక్కించింది. దీనికి 'నవ్‌రూప్' అనే టైటిల్‌ను ఖరారు చేసింది. ఈ నేపథ్యంలోనే ఈ చిత్రానికి సంబంధించిన ఒక కొత్త పోస్టర్‌ని సామాజిక మాధ్యమాల వేదికగా విడుదల చేసింది. "ప్రతి ప్రాంతానికి ప్రపంచంతో పంచుకోవడానికి ఎదురుచూస్తున్న ఒక శాశ్వతమైన కథ ఉంటుంది. ఒడిశాకి చెందిన ఒక అద్భుతమైన కథను మీ ముందుకు తీసుకొస్తున్నాం" అనే క్యాప్షన్‌ను పంచుకుంది.

ఈ పోస్టర్‌లో ఒక చేతిలో ఖడ్గాన్ని పట్టుకొని ఓ యుద్ధవీరుడు కనిపించిన తీరు ఆకట్టుకుంది. ఈ సినిమాని చిన్మయి దాస్ దర్శకత్వంలో త్రిప్తి సత్పతి, సోనియా దూబే సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇందులో మోహంటీ బాబుషాన్, ఉల్కా గుప్తా, అశుతోశ్ రామనారాయణన్ తదితరులు నటిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఒడియా, హిందీ, తెలుగు భాషల్లో విడుదల కానున్న ఈ సినిమా 2027లో ప్రేక్షకుల ముందుకు రానుంది.

కూర్చొని విశ్రాంతి తీసుకుంటే సరిపోదు.. ఆ మాటలే నాకు స్ఫూర్తి: ఉపాసన



అపోలో హాస్పిటల్స్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్, సినీ నటుడు రామ్‌చరణ్ సతీమణి ఉపాసన తన కెరీర్‌కు సంబంధించిన ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. విశాఖలో సీఐఐ భాగస్వామ్య సదస్సు సందర్భంగా నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొని మంత్రి నారా లోకేశ్ తో పలు అంశాలను పంచుకున్నారు. తాను వ్యాపార రంగంలోకి రావడానికి తన తాతయ్య చెప్పిన మాటలే కారణమని ఈ సందర్భంగా ఉపాసన గుర్తు చేసుకున్నారు.

"నువ్వు ఈ కుటుంబంలో పుట్టావు. పెళ్లి చేసుకొని మరో కుటుంబానికి వెళ్లావు. నీకు అవకాశాలు వచ్చినప్పుడు సద్వినియోగం చేసుకోకుండా ఇంట్లో కూర్చొని విశ్రాంతి తీసుకుంటే ఎలా? వాటిని పూర్తిస్థాయిలో ఉపయోగించుకుని సమాజంపై నీదైన ప్రభావం చూపించాలి" అని తన తాతయ్య చెప్పినట్లు ఉపాసన వెల్లడించారు. "ఆయన మాటలు నన్ను ఎంతగానో ప్రభావితం చేశాయి. అప్పటినుంచి ఇంట్లో ఉండకుండా ప్రతిరోజూ ఎంతో ఉత్సాహంతో పనిచేయాలని నిర్ణయించుకున్నా. కుటుంబంలో ఆస్తుల విషయంలో విభేదాలు రాకూడదనే ఉద్దేశంతో మా తాతయ్య ఈ విధానాన్ని తీసుకొచ్చారు" అని ఆమె తెలిపారు. ఇదే కార్యక్రమంలో మహిళల ఆరోగ్యం, సంతానోత్పత్తి అంశాలపైనా ఉపాసన మాట్లాడారు. "కళాశాల విద్య పూర్తయిన వెంటనే మహిళలు తమ సంతానోత్పత్తి సామర్థ్యాన్ని పరీక్షించుకోవాలి. దీనివల్ల భవిష్యత్తులో కెరీర్, కుటుంబం విషయంలో సరైన నిర్ణయాలు తీసుకునేందుకు అవకాశం ఉంటుంది. ప్రస్తుత జీవనశైలి కారణంగా గర్భం దాల్చడం గతంతో పోలిస్తే అంత సులభంగా లేదు. అందుకు అనుగుణంగా జీవనశైలిలో మార్పులు చేసుకోవాల్సిన అవసరం ఉంది" అని ఆమె అభిప్రాయపడ్డారు.

మనిషి మళ్లీ పశువు అవుతానంటే ఒప్పుకోను!



'కొన్ని లక్షల ఏండ్లు పట్టింది... పశువు మనిషి అవ్వడానికి! మళ్లీ పశువు అవుతానంటే నేనొప్పుకోను...' అంటున్నారు త్రిగుణ్. ఆయన చేస్తున్న ఈ సందడంతా 'జంగా' చిత్రానికి సంబంధించే. త్రిగుణ్ కథానాయకుడిగా నటించిన చిత్రమే ఇది. నేహా పఠాన్, వరలక్ష్మీ శరత్‌కుమార్ కీలక పాత్ర పోషించారు. కెవిన్ గడ్డం (శ్రీహరి) దర్శకత్వం వహించారు. రమ్య కిలారి, జయచంద్ర నాయుడు కిలారి నిర్మాతలు. శుక్రవారం ఈ సినిమా ప్రచార చిత్రాన్ని దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ విడుదల చేశారు. అందులో గాఢత నిండిన త్రిగుణ్ పాత్ర, కథా ప్రపంచం ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. పుట్టుక, చావు మధ్య ఉండే సంక్లిష్టతలు, ఆధ్యాత్మికతని అన్వేషించే కథనంతో ఈ చిత్రం రూపొందినట్టు సినీ వర్గాలు చెప్పాయి. మధునందన్, గగన్ విహారి, శ్రవణ్ రాఘవేంద్ర తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి మాటలు: ప్రసాద్ వర్మ, ప్రేమ్‌రాజ్, ఛాయాగ్రహణం: వెంకట్ సి.దిలీప్, మాటలు: ప్రసాద్ వర్మ, ప్రేమ్‌రాజ్.

అడగకుండానే అన్నీ వస్తున్నాయి.. ఆస్తి వివాదం వేళ అమితాబ్ పోస్ట్



అగ్రకథానాయకుడు అమితాబ్ బచ్చన్ ఓ ఆసక్తికరమైన విషయాన్ని తన బ్లాగ్ ద్వారా పంచుకున్నారు. ఏమీ లేనప్పుడు ఎన్నో కావాలని కోరుకుంటామని, తీరా అవన్నీ లభించినప్పుడు వాటిని ఏం చేయాలో తెలియక ఇబ్బంది పడతామని పేర్కొన్నారు. కొన్ని రోజులుగా అమితాబ్ ఇంట ఆస్తి వివాదం కొనసాగుతోన్న వేళ.. ఆయన ఈ పోస్ట్ చేయడం ఆసక్తికరంగా మారింది.

"మనం ఏదైనా పొందలేనప్పుడు దాని కోసం అడుగుతూనే ఉంటాం. ఏదో ఒకటి దొరికితే చాలు అనుకుంటాం. కానీ దేవుడి దయతో అన్నీ లభిస్తున్నప్పుడు.. ఇంత వచ్చేసిందేంటి? వీటన్నింటినీ ఏం చేయాలి? అని ఆలోచిస్తాం. ఇదే జీవిత సత్యం. అడగకుండానే అన్నీ వస్తున్నప్పుడు.. ఇలాగే భావిస్తాం. మనం దేవుడిని అడుగుతాం.. కానీ ఇంత ఎక్కువ కాదు" అని అమితాబ్ రాసుకొచ్చారు. ఇక ప్రపంచమంతా మనం చెప్పినట్లు నడుచుకోదని అమితాబ్ చమత్కరించారు. మీరు పరుగెత్తి ప్రపంచాన్ని అందుకోగలిగితే మంచిదే.. ఒకవేళ అందుకోలేకపోతే ఎప్పటికీ వెనకే ఉంటారని ఆయన అభిప్రాయపడ్డారు.

ముంబయిలోని అమితాబ్ నివాసం (జల్సా) ఆస్తి వివాదంతో వార్తల్లో నిలుస్తోంది. ఈ ఇంటి యాజమాన్య హక్కులను అమితాబ్ సోదరుడు అజితాబ్ బచ్చన్ భార్య రమోలా సవాల్ చేస్తున్నారు. ఈ ఇంటిని 1993లో అమితాబ్ బచ్చన్ భార్య జయా బచ్చన్ పేరు మీద గిఫ్ట్ డీడ్ కింద బదిలీ చేశారు. అయితే, అంతకుముందు ఆ ఆస్తి తన పేరు మీదే ఉందని రమోలా ఆరోపించారు. ఈ లావాదేవీ గురించి తనకు ఎలాంటి సమాచారం లేదని, తన అనుమతి లేకుండానే గిఫ్ట్ డీడ్ కింద ఇంటిని సొంతం చేసుకున్నారని ఆరోపిస్తూ ఆమె ఫిర్యాదు చేశారు.

ఘనంగా 'స్కాలర్' సినిమా ఫస్ట్ లుక్ ఆవిష్కరణ!

జన తెలంగాణ సినిమా

శ్రీ లక్ష్మి ఎడ్యుకేషన్ చారిటబుల్ ట్రస్ట్ ఉ సంతోష్ ఫిలిమ్స్ సంయుక్త ఆధ్వర్యంలో పొగాకు శిరీష మహేష్ న్యూ జెర్సీ యూఎస్ఏ వారి సౌజన్యంతో కౌశిక్, ప్రతిభా సిన్హా హీరో హీరోయిన్స్ గా, సుధాకర్ గౌడ్, పెంచల్ రెడ్డి ముఖ్య పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'స్కాలర్'. ఈరోజు నవంబర్ 14 చిల్డ్రన్స్ డే సందర్భంగా తెలుగు ఫిలిం చాంబర్ వేదికగా శ్రీ లక్ష్మి ఎడ్యుకేషన్ చారిటబుల్ ట్రస్ట్, సంతోష్ ఫిలిమ్స్ మరియు రామకృష్ణారెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫస్ట్ లుక్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. గతంలో ఎన్నో సందేశాత్మక బాలల చిత్రాలను నిర్మించిన డాక్టర్ భీమగాని సుధాకర్ గౌడ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న యూత్ ఫుల్ కమర్షియల్ సందేశాత్మక చిత్రం 'స్కాలర్' (ఖ్ఛిష్ణశీశ్రీఖితీ) ఫస్ట్ లుక్ పోస్టర్ ఈ వేదికలో ఘనంగా విడుదలైంది.

ఈ కార్యక్రమానికి బి.జి.ఆర్ మైనింగ్ డైరెక్టర్ శ్రీ బాలకోటి రెడ్డి గారు ముఖ్య అతిథిగా విచ్చేయగా... జూబ్లీహిల్స్ క్లబ్ ప్రెసిడెంట్ చక్రవర్తి రెడ్డి గారు మరియు రామకృష్ణారెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ చైర్మన్ పెంచల్ రెడ్డి గారు విశిష్ట అతిథులుగా పాల్గొని 'స్కాలర్' ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు.

ఈ సందర్భంగా దర్శక నిర్మాత డాక్టర్ భీమగాని సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ... సమాజంలో యువతను పెడదోవ పట్టిస్తూ నిలువెల్ల ముంచేస్తున్న డ్రగ్స్ మరియు గంజాయి అనే మహమ్మారి బారిన పడకుండా యువతను ఎలా రక్షించాలి, వాటి ప్రభావం నుంచి వారిని ఎలా వెనక్కి తీసుకురావాలనే ప్రధానాంశంతో ఈ సినిమాను రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఒక కుర్రాడు డ్రగ్స్‌కు బానిసలైన వారిని సాధారణ స్థితికి తీసుకురావడానికి ఒక డ్రగ్ కనిపెట్టి అంతర్జాతీయంగా పేరు ప్రఖ్యాతులు సంపాదించడం, ఆ డ్రగ్ మాఫియా అతని కుటుంబాన్ని మరియు చెల్లెలిని అంతం చేస్తే... ఆ డ్రగ్ మాఫియాను ఒక స్పిరిచ్యువల్ బ్యాక్‌డ్రాప్‌లో దేశం నివ్వెరపోయే రీతిలో హీరో ఎలా అంతం చేస్తాడనే ఉత్కంఠభరితమైన కథాంశంతో ఈ చిత్రం ఉంటుందని వెల్లడించారు. త్వరలోనే సినిమా షూటింగ్ విశేషాలను తెలియజేస్తామని ఆయన పేర్కొన్నారు. చిల్డ్రన్స్ డే సందర్భంగా ఫిలింనగర్ ప్రభుత్వ పాఠశాల బాల బాలికలకు మరియు ఇతర స్కూళ్లలో ప్రతిభ కలిగిన విద్యార్థులకు మెమెంటో గోల్డ్ మెడల్ ప్రశంసా పత్రాలతో బహూకరణ జరిగింది.



Published at H.NO. 1-107/3, PALAKURTHIVILLAGE, RAMAGUNDAM DIST, KARIMNAGAR TELANGANA Editor: R. CHAITANYA, RNI NO. TELTEL/2014/61071 Cell: 9701676775